


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 364 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 3 సెప్టెంబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :364 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 3 SEPTEMBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

- పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి చేరిన గోదావరి జలాలు
- రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామన్న హామీని నెరవేర్చామని చెప్పిన సీఎం చంద్రబాబు
- భవిష్యత్తులో సింహాచలం, అరసవల్లికి నీటిని తరలిస్తామని ప్రకటన
- గత ప్రభుత్వం విధ్వంసం చేస్తే, తాము అభివృద్ధి చేస్తున్నామని విమర్శ
- ఉత్తరాంధ్రను ఉన్నతాంధ్రగా మార్చడమే లక్ష్యమన్న ముఖ్యమంత్రి



# అనకాపల్లి మరో రంగారెడ్డి అవుతుంది..

# ఇది ఖాయం.. రాసిపెట్టుకోండి



ఉత్తరాంధ్ర దశాబ్దాల కలను సాకారం చేస్తూ, పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు అనకాపల్లి గడ్డపై అడుగుపెట్టాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం సాధించిన ఈ చారిత్రక ఘట్టానికి గుర్తుగా అనకాపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నామని, దాని ఫలితమే ఈ జలయజ్ఞమని అన్నారు.

## మాట నిలబెట్టుకున్నాం.. పునర్నిర్మాణం చేస్తున్నాం

గత ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తో కలిసి రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని, ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించారని చంద్రబాబు గుర్తుచేశారు. "ఆ దీవెనల ఫలితమే నేడు అనకాపల్లికి గోదావరమ్మను తీసుకురావడం. మొన్న వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కృష్ణమ్మను మార్కాపురానికి తరలించాం. ఈరోజు పోలవరం ఎడమ కాలవ ద్వారా గోదావరిని అనకాపల్లికి తీసుకొచ్చాం. ఇది ఒక చారిత్రక ఘట్టం" అని ఆయన అన్నారు.

- మిగతా 2లో



రాష్ట్రంలో సాగునీటి పండుగ..

## చంద్రబాబు అపర భగీరథుడు

- రాష్ట్రంలో నిజమైన భగీరథ ప్రయత్నం జరుగుతోందన్న పట్టాభి
- గోదావరి-కృష్ణా అనుసంధానాలతో ఏపీ సస్యశ్యామలం కాబోతోందని వ్యాఖ్య
- వైసీపీ నేతలు క్రెడిట్ చోరీ డిజార్డర్ తో బాధపడుతున్నారని ఎద్దేవా

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో నదుల అనుసంధానం, సాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణతో నిజమైన భగీరథ ప్రయత్నం జరుగుతోందని

- మిగతా 2లో

## ఈ దైవ సంకల్పం చంద్రబాబు రూపంలో నెరవేరింది

### పాయకరావుపేటలో అనిత



- పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు చేరిన గోదావరి జలాలు
- సీఎం చంద్రబాబు సంకల్పం వల్లే ఐదు దశాబ్దాల కల నెరవేరిందన్న హోంమంత్రి అనిత
- గత ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టును దెబ్బతీసిందని విమర్శ
- చంద్రబాబు అపర భగీరథుడని, ఒక్క ఓటుతోనే గోదారిని తెచ్చుకున్నామని వ్యాఖ్య
- పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేసే రోజు ఎంతో దూరంలో లేదని ధీమా

- మిగతా 2లో



## ఆదాయానికి మించిన ఆస్తుల కేసు.

### టీటీడీ డిప్యూటీ ఈవో లోకనాథం ఇంట ఏసీబీ సోదాలు

- తిరుపతి, తిరుమలలోని ఇల్లు, ఆఫీసులో ఏకకాలంలో దాడులు
- బంధువుల ఇళ్లు, గెస్ట్ హౌస్‌పైనా ఏసీబీ అధికారుల తనిఖీలు
- ఏడు ప్రత్యేక బృందాలతో కొనసాగుతున్న సోదాలు

- మిగతా 2లో

## నరసరావుపేట జేఎన్టీయూలో నూతన హాస్టళ్లను ప్రారంభించిన మంత్రి లోకేశ్

- పల్నాడు జిల్లాలో పర్యటించిన మంత్రి నారా లోకేశ్
- నరసరావుపేట జేఎన్టీయూకేలో నూతన హాస్టల్ భవనాల ప్రారంభం
- రూ.70 కోట్ల వ్యయంతో 1,600 మంది విద్యార్థులకు వసతి సౌకర్యం
- గౌతమి, కృష్ణవేణి, నాగార్జున పేర్లతో వసతి గృహాల నిర్మాణం
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు

- మిగతా 2లో



# "ఎటు చూసినా విధ్వంసం, వికృతమే"

### కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై కేటీఆర్ ఫైర్



- కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల
- కాంగ్రెస్ అన్ని రంగాల్లో విఫలమైందని కేటీఆర్ విమర్శ
- రూ.4.50 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపణ
- రుణమాఫీ హామీని పూర్తిగా అమలు చేయలేదన్న కేటీఆర్
- కాళేశ్వరం విషయంలో రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణ

పెన్ పవర్ డెస్క్:కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశం లో

- మిగతా 2లో

## 'అది విధ్వంసక చర్యే'..

### పాక్‌లో ఆలయం కూల్చివేతను ఖండించిన భారత్



పెన్ పవర్ డెస్క్:పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో ఇటీవల దాదాపు వందేళ్ల పురాతన ఆలయం కూల్చివేతను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనను విధ్వంసకర చర్యగా పేర్కొంది. ఈ వ్యవహారంలో అధికారుల ఉదాసీనత, శతాబ్దం క్రితం నాటి ఆలయాన్ని పరిరక్షించడంలో వారి వైఫల్యం ఆందోళనకరమని తెలిపింది.

- మిగతా 2లో



## నేపాల్‌లో ఉగ్రరూపం దాల్చిన నదులు.. మళ్లీ వరద ముప్పు!

- నేపాల్‌లో భారీ వర్షాలతో పలు నదులకు పోటెత్తిన వరదలు
- మూడు ప్రధాన నదుల్లో నీటిమట్టం హెచ్చరిక స్థాయిని దాటిన వైనం
- మర్స్యంగ్డి నదిలో ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్న వరద
- నదీ తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక
- దేశవ్యాప్తంగా రుతుపవనాలు చురుగ్గా ఉండటమే వరదలకు కారణం

పెన్ పవర్ డెస్క్:హిమాలయ దేశం నేపాల్‌ను భారీ వర్షాలు, వరదలు ముంచెత్తుతున్నాయి. దేశవ్యాప్తంగా రుతుపవనాలు చురుగ్గా ఉండటంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రధాన నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తూ ప్రమాదకర స్థాయికి చేరువయ్యాయి. ఈ నేపథ్యంలో, అధికారులు దేశంలోని మధ్య, పశ్చిమ, తూర్పు ప్రాంతాల ప్రజలకు వరద హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలందరూ

- మిగతా 2లో

# ఇది భిక్ష కాదు



### భారత్, చైనా, అమెరికా నుంచి నష్టపరిహారం కోరిన నేపాల్ మంత్రి

పెన్ పవర్ డెస్క్:నేపాల్‌ను ముంచెత్తిన ఘోర జలప్రళయం తీవ్ర నష్టాన్ని మిగిల్చిన వేళ, ఆ దేశ ప్రభుత్వం అంతర్జాతీయ వేదికలపై కీలక విజ్ఞప్తి చేసింది. ప్రపంచంలోనే అత్యధికంగా గ్రీన్‌హౌస్ వాయువులను విడుదల చేస్తున్న భారత్, చైనా, అమెరికా దేశాల నుంచి 'వాతావరణ మార్పుల నష్టపరిహారం' కోరుతూ నేపాల్

- మిగతా 2లో

- నేపాల్ ఆకస్మిక వరదల వల్ల ఇప్పటి వరకు 11 వందల మందికి పైగా మృతి
- పారిశ్రామిక దేశాలు విడుదల చేసే ఉద్గారాల వల్ల తాము మూల్యం చెల్లించుకుంటున్నామన్న నేపాల్
- తమకు నష్టపరిహారం చెల్లించడం చట్టపరమైన బాధ్యత అని వ్యాఖ్య



## అన్నయ్యా.. మీరే నా మొదటి హీరో

పెన్ పవర్ డెస్క్: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుట్టిన రోజు వేడుకలను ఆయన అభిమానులు, జనసేన కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తనకు బర్త్‌డే శుభాకాంక్షలు చెప్పిన వారందరికీ పవన్ కృతజ్ఞతలు చెప్పారు. తన సోదరుడు,

- మిగతా 2లో

## నాన్నే నా స్ఫూర్తి

### వైయస్ఆర్‌ను తలచుకుంటూ.. వైయస్ జగన్ భావోద్వేగ సందేశం

పెన్ పవర్ డెస్క్: మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# రాష్ట్రంలో సాగునీటి పండుగ.. చంద్రబాబు అపర భగీరథుడు

- మొదటి పేజి తరువాయి
ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి కొనియాడారు. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశను ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ప్రారంభించారని... పోలవరం కాలువను కూడా ప్రారంభించబోతున్నారని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ఘట్టాలతో రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొందని, గోదావరి-కృష్ణా నదుల అనుసంధానంతో ఏపీ సస్యశ్యామలం కాబోతోందని హర్షం వ్యక్తం చేశారు.దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా కూటమి ప్రభుత్వం ప్రాజెక్ట్‌ల క్యాలెండర్‌ను విడుదల చేసిందని, అందులో కేటాయించిన 36 ప్రాజెక్టుల్లో ఏకంగా 14 ప్రాజెక్టులు రాయలసీమ ప్రాంతానికే చెందడం సీమ పట్ల చంద్రబాబుకు ఉన్న అంకితభావానికి నిదర్శనమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష వైసీపీపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.గత ఐదేళ్ల పాలనలో జగన్ రాయలసీమ ప్రాజెక్టులకు కనీసం రూ.2,000 కోట్లు కూడా ఖర్చు చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. కుప్పంకు నీళ్లిచ్చామని చెప్పి ట్యాంకర్లతో నీటిని తెచ్చి డ్రామాలు ఆడారని.. కానీ చంద్రబాబు మాత్రమే నిజంగా కుప్పంకు నీటిని తీసుకెళ్లారని గుర్తుచేశారు. అన్నమయ్య ప్రాజెక్టు గేట్లకు గ్రీజ్ కూడా పూయలేని చేతకానితనంతో నాటి ప్రభుత్వం విపత్తును కొనితెచ్చిందని విమర్శించారు. టీబీ డ్యామ్ గేట్లను యుద్ధప్రాతిపదికన మార్చి నీటి నిల్వపై భరోసా కల్పించింది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు.వైసీపీని 'గొడ్డలి పార్టీ'గా అభివర్ణించిన పట్టాభి... వారు క్రెడిట్ చోరీ డిజార్డర్ తో బాధపడుతున్నారని ఎద్దేవా చేశారు. రివర్స్ టెండరింగ్ పేరిట వేల కోట్లు దోచుకుని, పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతినడానికి, పనులు 17 నెలలు నిలిచిపోవడానికి జగనే కారణమని ఆరోపించారు. జగన్ హయాంలో 'జలయజ్ఞం' కాస్త 'ధనయజ్ఞం'గా మారిందని... అనుమతులు లేని రాయలసీమ లిఫ్ట్ పేరుతో మట్టి పనుల కింద వైసీపీ నేత పెద్దిరెడ్డికి రూ.1,000 కోట్లు దోచిపెట్టారని మండిపడ్డారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పనులను చూసి ఓర్వలేకనే వైసీపీ నేతలు కడుపుమంటతో అల్లాడిపోతున్నారని అన్నారు.

# ఇది భిక్ష కాదు

- మొదటి పేజి తరువాయి
విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్ సంచలన ప్రకటన చేశారు.భోటేకోషి నదిలో సంభవించిన ఆకస్మిక వరదల వల్ల ఇప్పటికే 1,100 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, వేలాది మంది గల్లంతయ్యారు. ఈ తీవ్ర విపత్తు వాతావరణ మార్పుల వల్ల హిమనీనదాలు (గ్లేసియర్లు) విరుచుకుపడటం వల్లే సంభవించిందని శిశిర్ ఖనాల్ పేర్కొన్నారు. వాతావరణ మార్పులకు తమ దేశం కారణం కాకపోయినా, అతిపెద్ద పారిశ్రామిక దేశాలు విడుదల చేసే ఉద్గారాల వల్ల తాము తీవ్ర మూల్యం చెల్లించుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది తమకు ఇచ్చే సాయం లేదా భిక్ష కాదని, బాధితులకు చెల్లించాల్సిన చట్టపరమైన, నైతిక బాధ్యత అని స్పష్టం చేశారు.తమ దౌత్య విధానాన్ని 'సాయం కోరడం' నుంచి 'న్యాయం, నష్టపరిహారం పొందే' దిశగా మారుస్తున్నట్లు వెల్లడించారు. ఈ అంశాన్ని ఐక్యరాజ్యసమితి గ్లోబల్ లాస్ అండ్ డ్యామేజ్ ఫండ్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు... రానున్న ఐరాస సర్వసభ్య సమావేశంలో ఈ అంశాన్ని లేవనెత్తనున్నట్లు సమాచారం. దెబ్బతిన్న మౌలిక సదుపాయాలు, పునర్నిర్మాణానికి ప్రాథమికంగా 4 నుంచి 5 బిలియన్ డాలర్లు అవసరమవుతాయని అంచనా వేస్తున్నారు.

# నాన్నే నా స్ఫూర్తి

- మొదటి పేజి తరువాయి
తన తండ్రిని స్మరించుకుంటూ భావోద్వేగ సందేశాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. "మిస్ యూ ఆల్వేస్, డాడ్! యూ విల్ ఫరెవర్ బీ మై ఇన్‌స్పిరేషన్" అంటూ తండ్రిపై తనకున్న ఆప్యాయతను వ్యక్తం చేశారు.
వైయస్ఆర్ తనకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని వైయస్ జగన్ పేర్కొన్నారు. తండ్రితో తనకున్న అనుబంధాన్ని, ఆయన జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అంతకుముందు ఇడుపులపాయలోని వైయస్ఆర్ ఘాట్ వద్ద కుటుంబ సభ్యులు, పార్టీ కేడర్‌తో కలిసి మహానేతకు నివాళులర్పించారు.

## అన్నయ్యా.. మీరే నా మొదటి హీరో

- మొదటి పేజి తరువాయి
అగ్ర కథానాయకుడు చిరంజీవి విష్ చేస్తూ పెట్టిన పోస్టుకు ఉద్వేగభరితంగా స్పందించిన పవన్.. తన ఎదుగుదలకు ఆయన ఇచ్చిన ప్రోత్సాహాన్ని గుర్తు చేసుకుంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు."మీ ప్రేమ, ఆప్యాయత, శుభాకాంక్షలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. చిన్ననాటి నుంచి నాపై మీరు చూపిన నమ్మకం, ఇచ్చిన అండ నా జీవితంలో ఎంతో ప్రత్యేకమైనవి. తండ్రి స్థానంలో నిలిచి నాకు దిశ చూపిన మీరు నా జీవితంలో మొదటి హీరో. జీవితంలో ఏం సాధించాలో తెలియని రోజుల నుంచి నన్ను నడిపించిన మీ మాటలు, మీ ఆలోచనలు నాతోనే ఉన్నాయి.కుటుంబం పట్ల మీ ప్రేమను, సమాజం పట్ల మీ బాధ్యతను, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవాలనే మీ తపనను చూస్తూ పెరిగాను. ఆ అనుభవాలే నా ఆలోచనలకు ఒక దిశను ఇచ్చాయి. మీరు నా జీవితానికి ఎప్పటికీ మార్గదర్శి. మన ఇలవేల్పు శ్రీ ఆంజనేయస్వామి ఆశీస్సులతో, మీ ఆశీస్సులతో ముందుకు సాగుతాను" అని పవన్ పేర్కొన్నారు.

## నాదెండ్ల పవన్ ను తప్పదోవ పట్టిస్తున్నారా?

# ఎవరి మనసులో ఏముంది?

జనసేన పార్టీలో కీలక నేత నాదెండ్ల మనోహర్ పై ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నారు. నాదెండ్ల తమ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కు రాజకీయంగా తప్పుదోవ పట్టిస్తున్నారన్న భావన క్యాడర్ లో నెలకొంది. అంతా తానే అయి.. అధినేతను ఎవరినీ కలవనివ్వకుండా, వాస్తవ విషయాలను చెప్పనివ్వకుండా దాచి ఉంచుతున్నారని సోషల్ మీడియా వేదికగా ఆరోపిస్తున్నారు. నాదెండ్ల మనోహర్ పై ఇటువంటి ఆరోపణలు కొత్తేమీ కాదు. జనసేన పార్టీ పెట్టిన నాటి నుంచి పవన్ కల్యాణ్ వెన్నంటే ఉన్న నాదెండ్లను పార్టీ నేతలు, కార్యకర్తలు వ్యతిరేకిస్తూనే వస్తున్నారు. తమ వ్యతిరేకతను సోషల్ మీడియాలో వ్యక్త పరుస్తున్నారు. అంతే తప్పించి సభల్లోనూ, సమావేశాల్లోనూ పవన్ కల్యాణ్ కు చెప్పేందుకు మాత్రం ప్రయత్నం చేయడం లేదు. అయితే నాదెండ్ల కేవలం పవన్ చేసిన సూచనల మేరకే అమలు చేస్తున్నారని, ఇందులో ఆయన తప్పేముందని కూడా కొందరు నాదెండ్ల మనోహర్ ను సమర్థిస్తున్నారు.

### పార్టీలో కీలకంగా మారడంతో...

ఇక ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురి కావడం, చంద్రబాబుతో భేటీలోనూ, పార్టీ నేతల సమావేశంలోనూ నాదెండ్ల మనోహర్ కీలకం గా వ్యవహరిస్తున్నారు. పవన్ కల్యాణ్ ఆయనను నమ్మి కీలక పాత్రను అప్పగించారని చెబుతున్నారు. జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్, ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పై పార్టీ క్యాడర్ మరియు నేతల్లో కొంత అసంతృప్తి ఉందనే ప్రచారం సోషల్ మీడియా మరియు కొన్ని రాజకీయ వర్గాల్లో సాగుతుంది. .ప్రస్తుతం జనసేన పార్టీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తమవుతున్న తరుణంలో, నాయకత్వం మరియు క్యాడర్ మధ్య సమన్వయం కోసం ఆయన విస్తృతంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. గెలిచే స్థానాల్లోనే పోటీ చేయాలని, బలం లేని చోట పోటీకి దిగవద్దని నాదెండ్ల మనోహర్ మనోహర్ వ్యాఖ్యానించడం దిగువ శ్రేణి నేతల్లో ఆగ్రహానికి కారణమయింది.

# అనకాపల్లి మరో రంగారెడ్డి అవుతుంది.. ఇది ఖాయం.. రాసిపెట్టుకోండి

- మొదటి పేజి తరువాయి
హెలికాప్టర్‌లో వస్తున్నప్పుడు తూర్పు కనుమలు, అడవులు, వాగులను దాటుకుని తరలివస్తున్న గోదావరి జలాలను చూసి ఎంతో సంతృప్తి కలిగిందని తెలిపారు. "అనకాపల్లి బెల్లం ఎంత తీయగా ఉంటుందో, ఈ రోజు అంతే తీయగా ఎప్పటికీ గుర్తుండిపోతుంది" అని సీఎం వ్యాఖ్యానించారు.

### ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చే జల ప్రణాళిక

ఈ జల ప్రవాహం ఇక్కడితో ఆగదని, వచ్చే ఏడాది సింహాద్రి అప్పన్న చెంతకు, ఆ తర్వాత అరసవల్లి సూర్యనారాయణ స్వామి పాదాల చెంతకు గోదావరి జలాలను తీసుకెళ్లి వంశధార నదికి అనుసంధానం చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని అన్ని నదులను అనుసంధానం చేసి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.
"గలగల గోదావరి, బిరబిరా కృష్ణమ్మ అని పాటల్లో విన్నాం. ఇప్పుడు దానిని నిజం చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంది. ఈ జల విజయం ప్రజల విజయం," అని ఆయన అన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి ఈ ప్రాజెక్టును అనుసంధానించి 12 ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు రూ. 3,200 కోట్లు ఖర్చు చేస్తామని, 2028 నాటికి వాటిని జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు.

### గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "2019 నాటికి మేము పోలవరం పనులను 72% పూర్తి చేశాం. కానీ తర్వాత వచ్చిన గడ్డలి పార్టీ నిర్లక్ష్యంతో డయాఫ్రం వాల్ కొట్టుకుపోయి ప్రాజెక్టు గోదావరి పాలయ్యే పరిస్థితికి వచ్చింది. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు రూ. 500 కోట్లు కూడా ఖర్చు పెట్టని ఆ నాయకుడు, తన నివాసం కోసం రుషికొండలో ప్యాలెస్‌కు రూ. 500 కోట్లు ఖర్చు పెట్టారు. ఆ డబ్బుతో నాలుగైదు ప్రాజెక్టులు పూర్తయ్యేవి" అని ఆయన ఆరోపించారు.
విశాఖకు డేటా సెంటర్ వస్తే నీరు, విద్యుత్ కొరత వస్తుందని ఇప్పుడు పేటీఎం బ్యాచ్‌తో ప్రచారం చేయిస్తున్నారని, కానీ ఐదు డేటా సెంటర్లకు అవసరమైన దానికంటే వందల రెట్లు ఎక్కువ నీటిని ఇచ్చే శక్తి తమకుందని స్పష్టం చేశారు. భోగాపురం, వెలిగొండలాగే ఈ ప్రాజెక్టు క్రెడిట్‌ను కూడా దొంగిలించేందుకు గత పాలకులు ప్రయత్నిస్తారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### ఉత్తరాంధ్ర అభివృద్ధిపై దార్శనికత

"సాగునీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు. జలం ఉంటేనే జీవం, జీవితం," అని చంద్రబాబు అన్నారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా మొత్తం 4 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు అందుతుందని, పరిశ్రమలకు 23 టీఎంసీల నీటిని కేటాయిస్తామని వివరించారు. అదానీ డేటా సెంటర్, ఆర్సెలార్ మిత్తల్, గ్రీన్ హైడ్రోజన్, సెమీ కండక్టర్, ఫార్మా వంటి పరిశ్రమలతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయని అన్నారు.
"ఒకప్పుడు హైదరాబాద్ పక్కన రంగారెడ్డి ఎలా అభివృద్ధి చెందిందో, రేపు అనకాపల్లి మరో రంగారెడ్డి అవుతుంది. ఉత్తరాంధ్ర నుండి వలసలు పోవడం కాదు, ఉత్తరాంధ్రకే వలసలు వస్తారు. ఉత్తరాంధ్ర ఉత్తమాంధ్రగా, ఉన్నతాంధ్రగా మారుతుంది. ఇది ఖాయం, రాసిపెట్టుకోండి" అని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

### ప్రజలకు పిలుపు.. భవిష్యత్తుకు భరోసా

గతంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పట్టిసీమ, పురుషోత్తపట్నం ద్వారా నదుల అనుసంధానం చేశానని, ఇప్పుడు అనకాపల్లికి నీరు తెచ్చానని, రాబోయే మూడేళ్లలో రూ. 35,000 కోట్లతో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. "పాలకులం కాదు, మీకు సేవకులం. పదవి అంటే పెత్తనం కాదు, జవాబుదారితనం. మాకు అహంకారం లేదు, అంకితభావం ఉంది" అని అన్నారు. ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర విజన్ 2047'తో రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలబెడదామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# "ఎటు చూసినా విధ్వంసం, వికృతమే"

- మొదటి పేజి తరువాయి
కేటీఆర్ మాట్లాడారు.కాంగ్రెస్ పాలనలో ఎటు చూసినా విధ్వంసం, వికృతం కనిపిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఇది వెయ్యి రోజుల పాలన కాదని.. 'పీడన' అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను ఈ శతాబ్దపు అతిపెద్ద మోసంగా అభివర్ణించారు. పేదల భూములను నిషేధిత జాబితాలో పెట్టి 30 శాతం కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. అభివృద్ధి పనులు పెద్దగా చేయకుండానే రాష్ట్ర ప్రభుత్వం రూ.4.50 లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు.
రూ.50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి రూ.20 వేల కోట్లు మాత్రమే చేశారని కేటీఆర్ అన్నారు. రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్లపై ఒట్టు పెట్టారని గుర్తుచేశారు. మాఫీ పూర్తిగా చేయకుండా 70 శాతం మంది రైతులను మోసం చేశారని ఆరోపించారు. కేసీఆర్ తెలంగాణను అన్నపూర్ణగా మార్చారని.. కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని నాశనం చేసిందని విమర్శించారు.కాంగ్రెస్ పాలనలో ఢిల్లీకి మూటలు మోయడం, పదవుల కోసం కొట్లాడుకోవడం తప్ప మరేమీ లేదని కేటీఆర్ విమర్శించారు. రైతుబంధు పథకాన్ని నిలిపివేసి రాహుల్ బంధుకు ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. గోదావరి, కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగితే కాంగ్రెస్‌ను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షతో రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. మిస్ వరల్డ్ పోటీలు, లియోనెల్ మెస్సీ కార్యక్రమాలకు భారీగా నిధులు ఖర్చు చేసిన ప్రభుత్వం, రైతులకు నీళ్లు ఇచ్చేందుకు మాత్రం డబ్బులు ఖర్చు చేయడం లేదని విమర్శించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. జాబ్ క్యాలెండర్ పేరుతో జాబ్‌లెస్ క్యాలెండర్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో రాహుల్ గాంధీతో కలిసి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు.. తెలంగాణలో నిరుద్యోగులపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు.

## 'అది విధ్వంసక చర్యే'..

# పాక్‌లో ఆలయం కూల్చివేతను ఖండించిన భారత్

- మొదటి పేజి తరువాయి
"పాకిస్థాన్‌లో వందేళ్ల క్రితం నాటి ఆలయంపై జరిగిన విధ్వంసకాండను ఖండిస్తున్నాం. ఇలాంటి ఘటనలు ఆ దేశంలో మైనారిటీల దుస్థితిని, అలాగే వారి మత స్వేచ్ఛ, ప్రార్థనా మందిరాల విషయంలో జరుగుతున్న ఉల్లంఘనలను స్పష్టం చేస్తున్నాయి. సంబంధిత ఘటనపై పాకిస్థాన్ ప్రభుత్వం తక్షణమే పారదర్శకంగా విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలి. అంతేకాకుండా.. ఆ ఆలయాన్ని పునరుద్ధరించేందుకు చొరవ చూపాలి. మైనారిటీల భద్రత, వారి సాంస్కృతిక వారసత్వానికి భరోసా కల్పించాలి" అని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జయస్వాల్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

### ఆమె గౌను ఫ్యాషన్ కాదు.. 'ప్రసవ వేదన' కథ

నరోవల్‌లోని సిరాజ్ గ్రామంలో ఉన్న ఆ ఆలయానికి సంబంధించిన స్థలాన్ని పక్కనే ఉన్న మదర్సాలో కలిపేందుకు మత ఛాందసవాదులు కూల్చివేతకు పాల్పడ్డారని స్థానిక ప్రజలు, మైనారిటీ సంస్థలు, రాజకీయ నేతలు పేర్కొన్నారు. అయితే, ఈ పాత ఆలయం భారీ వర్షాల కారణంగా ధ్వంసమయ్యిందని ప్రభుత్వం చెబుతోంది.

# నేపాల్‌లో ఉగ్రరూపం దాల్చిన నదులు.. మళ్లీ వరద ముప్పు!

- మొదటి పేజి తరువాయి
అత్యంత అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. నేపాల్ హైడ్రాలజీ అండ్ మెటియరాలజీ విభాగం ఫ్లడ్ ఫోర్‌కాస్టింగ్ డివిజన్ వెల్లడించిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం 6 గంటల నాటికి మూడు ప్రధాన నదుల్లో నీటిమట్టాలు హెచ్చరిక స్థాయిని దాటాయి. సింధూలి జిల్లాలోని సన్ కోశీ నది, గూర్ఖా జిల్లాలోని బుధి గండకి నది, దడెల్ధురా జిల్లాలోని మహాకాళి నదుల్లో నీటి ప్రవాహం ఆందోళనకరంగా ఉంది. ఈ నదుల్లో నీటిమట్టం మరింత పెరిగే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.మరోవైపు, లమ్‌జంగ్ జిల్లాలోని మర్స్యంగ్ది నదిలో ప్రవాహం ఇప్పటికే ప్రమాదకర స్థాయిని దాటింది. నిన్న రాత్రి 11:15 గంటలకు భకుందెబెసి వాటర్ లెవెల్ మానిటరింగ్ కేంద్రం వద్ద ఈ నది ప్రమాద స్థాయిని దాటినట్లు అధికారులు గుర్తించారు. ప్రస్తుతం ఈ నదిలో నీటిమట్టం ఇంకా పెరుగుతూనే ఉందని, ఇది తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఫ్లడ్ ఫోర్‌కాస్టింగ్ డివిజన్ పేర్కొంది. దీంతో నదీ పరివాహక ప్రాంతాల్లో వరద ముప్పు ఎక్కువగా ఉందని హెచ్చరించింది.
ఈ పరిణామాల నేపథ్యంలో, నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డీఆర్‌ఆర్‌ఎంఏ) ప్రజలకు కీలక సూచనలు చేసింది. ముఖ్యంగా మర్స్యంగ్ది నది దిగువ ప్రాంతాల ప్రజలు వెంటనే అప్రమత్తం కావాలని కోరింది. నదీ తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి సిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం రాజధాని ఖాట్మండు సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతున్నందున, ప్రజలు అధికారిక హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని అధికారులు సూచించారు.

# నరసరావుపేట జేఎన్టీయూలో నూతన హాస్టళ్లను ప్రారంభించిన మంత్రి లోకేశ్

రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ నేడు పల్నాడు జిల్లాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నరసరావుపేట మండలం కాకాని గ్రామ సమీపంలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో (జేఎన్టీయూ కాకినాడ పరిధి) నూతనంగా నిర్మించిన హాస్టల్ భవనాలను ఆయన ప్రారంభించారు. రూ.70 కోట్ల వ్యయంతో 1,600 మంది విద్యార్థినీ విద్యార్థుల కోసం ఆధునిక సౌకర్యాలతో ఈ వసతి గృహాలను నిర్మించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మంత్రి లోకేశ్ ఆవిష్కరించారు. అనంతరం గౌతమి, కృష్ణవేణి, నాగార్జున పేర్లతో నిర్మించిన మూడు హాస్టల్ భవనాలను రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవం తర్వాత హాస్టల్ ప్రాంగణాన్ని, గదులను కలియతిరిగి విద్యార్థులకు కల్పించిన వసతులను పరిశీలించారు. అంతకుముందు కళాశాల ప్రాంగణానికి విచ్చేసిన మంత్రి లోకేశ్ కు యూనివర్సిటీ యాజమాన్యం, విద్యా ర్థులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్‌తో పాటు రాజ్యసభ ఎంపీ భాష్యం రామకృష్ణ, నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, జీవీ ఆంజనేయులు, జూలకంటి బ్రహ్మారెడ్డి, భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. అలాగే, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ వి.సంజనా సిమ్హా, జేఎన్టీయూకే వైస్ ఛాన్సలర్ సీఎస్ఆర్కే ప్రసాద్, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ బీటీ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

# ఆదాయానికి మించిన ఆస్తుల కేసు. టీటీడీ డిప్యూటీ ఈవో లోకనాథం ఇంట ఏసీబీ సోదాలు

టీటీడీలో అవినీతి ఆరోపణలు కలకలం రేపాయి. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలపై టీటీడీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (డీఈవో) ఎం. లోకనాథం నివాసం, కార్యాలయాలపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఈరోజు దాడులు నిర్వహించారు. తిరుపతి, తిరుమలతో పాటు ఆయన బంధువుల ఇళ్లలోనూ ఏకకాలంలో సోదాలు జరుగుతున్నాయి.ఏసీబీ డీఎస్పీ శ్రీనివాసరావు నేతృత్వంలో ఏడు బృందాలు ఈ సోదాల్లో పాల్గొన్నాయి. ఈరోజు ఉదయం 6 గంటలకే అధికారులు తిరుపతిలోని పెద్దకాపు లేఅవుట్‌లో ఉన్న లోకనాథం నివాసానికి చేరుకున్నారు. ఆ సమయంలో ఆయన ఇంట్లోనే ఉండగా తనిఖీలు ప్రారంభించారు. అదే సమయంలో తిరుమలలోని ఆయన కార్యాలయంలో మరో బృందం సోదాలు చేపట్టింది. ఈ దాడులు ఆదాయానికి మించిన ఆస్తుల కేసుకు సంబంధించిన విచారణలో భాగంగా జరుగుతున్నాయని ఏసీబీ వర్గాలు తెలిపాయి.ఈ సోదాలను అధికారులు బహుళ ప్రాంతాల్లో ఏకకాలంలో నిర్వహిస్తున్నారు. తిరుపతిలో లోకనాథం ఇద్దరు బావమరుదుల ఇళ్లలో, యెర్పేడు మండలం చెల్లూరులో ఉన్న ఆయన సోదరి నివాసంలోనూ తనిఖీలు చేపట్టారు. తిరుమలలో లోకనాథంకు సంబంధం ఉందని భావిస్తున్న ఒక గెస్ట్ హౌస్‌లో కూడా సోదాలు కొనసాగుతున్నాయి. విచారణలో భాగంగా తిరుపతి ఎస్టీవీ నగర్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలో ఉన్న లోకనాథం బ్యాంక్ లాకర్లను కూడా అధికారులు తెరిచి పరిశీలిస్తున్నారు. లోకనాథం ప్రస్తుతం శ్రీవారి ఆలయం టెంపుల్ డిప్యూటీ ఈవోగా కీలక బాధ్యతల్లో ఉండగా, గతంలో టీటీడీలో వివిధ హోదాల్లో పనిచేశారు.గత దశాబ్ద కాలంలో ఒక టీటీడీ ఉన్నతాధికారిపై ఏసీబీ సోదాలు నిర్వహించడం ఇది రెండోసారి. 2016లో అప్పటి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి. భూపతి రెడ్డి నివాసంపైనా ఇదే తరహా ఆరోపణలతో ఏసీబీ దాడులు చేసింది. అప్పట్లో ఆయనకు సంబంధించిన 12 ఇంటి స్థలాలు, ఒక అపార్ట్‌మెంట్, నాలుగు అంతస్తుల భవనం పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం లోకనాథం ఆస్తులపై సోదాలు కొనసాగుతుండగా, పూర్తి వివరాలు తనిఖీల తర్వాత వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ఈ దైవ సంకల్పం చంద్రబాబు రూపంలో నెరవేరింది

ఉత్తరాంధ్ర దశాబ్దాల కలను సాకారం చేస్తూ పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు ఈ ప్రాంతానికి చేరాయి. ఈ చారిత్రక ఘట్టంపై రాష్ట్ర హోం శాఖ మంత్రి, పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత హర్షం వ్యక్తం చేశారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు దృఢ సంకల్పం, అవిశ్రాంత కృషి వల్లే సాధ్యమైందని కొనియాడారు. "నీరు ఉన్నచోటే జీవం, ప్రగతి, అభివృద్ధి ఉంటాయి. ఐదు దశాబ్దాలుగా ఉత్తరాంధ్ర ప్రజలు ఎదురుచూస్తున్న కలను నిజం చేసిన మహానీయుడు చంద్రబాబు" అని ఆమె ప్రశంసించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అనిత మాట్లాడుతూ.. "పోలవరం కేవలం ఒక ప్రాజెక్టు కాదు, అదొక జీవనాడి, ఒక ఎమోషన్. మన చిన్నతనం నుంచి వింటున్న పోలవరం ఈరోజు కళ్లముందు సాకారం కావడం చంద్రబాబు దయవల్లే సాధ్యమైంది. ఆలోచనలు ఎవరికైనా వస్తాయి, కానీ వాటిని కార్యరూపంలో పెట్టే దృఢ సంకల్పం, పట్టుదల, దైవానుగ్రహం అన్నీ కలిస్తే ఆరు అడుగుల రూపంలో మన ముందున్న చంద్రబాబు గారు" అని అన్నారు. ఈ బృహత్కార్యంలో చంద్రబాబుకు రాముడి వెంట హనుమంతుడిలా సహకరిస్తున్నారంటూ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గత ఐదేళ్ల పాలనపై అనిత తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "2014-19 మధ్య చంద్రబాబు పోలవరం పనులను 72% పూర్తి చేస్తే, ఆ తర్వాత వచ్చిన గొడ్డలిపాటి నేతలు రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టును నాశనం చేశారు. ఐదేళ్లలో కనీసం 2% పనులు కూడా చేయకుండా ఆటంకాలు సృష్టించారు. ప్రాజెక్టు ఐదేళ్లు ఆలస్యం కావడం అంటే ఒక రైతు జీవితంలో ఐదేళ్ల నిరీక్షణ, ఒక ప్రాంత అభివృద్ధిలో ఐదేళ్ల వెనకడుగు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాటి నీటిపారుదల శాఖ మంత్రి అసెంబ్లీలో "పోలవరం ఎవరి చేతిలో ప్రారంభం కావాలో రాసిపెట్టి ఉందో, ఆయనే పూర్తి చేస్తారు" అని చెప్పిన మాటలను ఆమె గుర్తుచేశారు. ఆ దైవ సంకల్పం చంద్రబాబు రూపంలో నెరవేరిందని పేర్కొన్నారు.చంద్రబాబును 'అపర భగీరథుడు'గా అభివర్ణించిన అనిత, "పురాణాల్లో భగీరథుడు గంగ కోసం ఘోర తపస్సు చేశాడు. కానీ మనం గోదారమ్మ తల్లిని ఉత్తరాంధ్రకు తీసుకురావడానికి చంద్రబాబుకు ఒకే ఒక్క ఓటు వేశాం. ఆ ఒక్క ఓటుతోనే నాసిక్‌లో పుట్టిన గోదావరి 180 కిలోమీటర్లు ప్రయాణించి మన పొలాల దాకా వచ్చింది" అని అన్నారు. గతంలో వెనుకబడిన నియోజకవర్గంగా ఉన్న పాయకరావుపేట, నేడు ఆర్సెలర్ మిట్టల్ వంటి పరిశ్రమలతో పారిశ్రామిక, వ్యవసాయ ముఖద్వారంగా మారిందని తెలిపారు."ఒకే ఒక్క ఓటు గోదారమ్మను, ఆర్సెలర్ మిట్టల్‌ను, భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను, పరిశ్రమలను తీసుకొచ్చింది. సరైన వ్యక్తికి సరైన సమయంలో ఓటు వేస్తే ఇంత అభివృద్ధి జరుగుతున్నప్పుడు, మాకు మరో వ్యక్తికి ఓటేయాలన్న ఆలోచన కూడా రాదు. మీరే మా ముఖ్యమంత్రి, మీతోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధ్యం" అని అనిత ధీమా వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేసే రోజు ఎంతో దూరంలో లేదని, ముఖ్యమంత్రి వెంటే తామంతా నడుస్తామని స్పష్టం చేశారు.

# వార్డుల్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం



**కూర్మన్నపాలెం :పెన్ పవర్, సెప్టెంబర్02:** బూత్ నెంబర్-73లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం వార్డ్ అధ్యక్షుడు సాయి సన్యాసి విజయరామరాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాన్ రమేష్, దాలయ్య,ముప్పిని సురేష్, సన్యాసిరావు, తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం ।అనకాపల్లి। అల్లూరి జిల్లా

# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

- సేవా కార్యక్రమాలతో మార్మోగిన దక్షిణం
- భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్
- రక్తదానం, మెడికల్, కంటి వైద్య శిబిరాలు నిర్వహించిన జనసేన శ్రేణులు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 02 ,:**జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా విశాఖ దక్షిణ నియోజకవర్గంలో జనసేన పార్టీ శ్రేణులు పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాయి. యువజన విభాగం సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మె ల్యే, జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివా స్ పాల్గొన్నారు.పూర్ణా మార్కెట్ నుంచి జగదాంబ మీదుగా ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ సాగింది. జనసేన యువత, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పవన్ కళ్యాణ్‌పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రధాన జంక్షన్లలో పవన్ కళ్యాణ్ జన్మదిన శుభాకాంక్షలతో ఏర్పాటు చేసిన పోస్టర్లు, బ్యానర్లతో ప్రాంతం పండుగ వాతావరణాన్ని తలపించింది.ర్యాలీ అనంతరం మెగా రక్తదాన శిబిరంతో పాటు ఉచిత మెడికల్ క్యాంప్, కంటి వైద్య శిబిరాలను నిర్వహించారు. లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్, ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్, రోటరీ బ్లడ్ బ్యాంక్, రెడ్‌క్రాస్ తదితర సంస్థల సహకారంతో రక్తదాన కార్యక్రమాన్ని చేపట్టారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో రక్తదానం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా సేవా దినోత్సవంగా నిర్వహించడం జనసేన పార్టీ ప్రత్యేకత అన్నా రు. రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలను కాపాడటంతో పా టు వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు సేవలందించడం అభినం దనీయమన్నారు.పవన్ కళ్యాణ్ పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా జనసేన శ్రేణులు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయని తెలిపారు. విశాఖ నగరంలో ప్రతి వార్డు, ప్రతి ప్రాంతంలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.జనసేన పార్టీ ప్రజల్లో ఉంటూ, ప్రజల కోసం పనిచేసే పార్టీ అని ఎమ్మెల్యే అన్నారు. పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తిని ప్రతి కార్యకర్త ఆచరణలో చూపించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, వార్డు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# సెప్టెంబర్ 3 వరకు పెన్షన్ల పంపిణీ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబర్ 02 :** రాష్ట్రవ్యాప్తంగా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ గడువును సెప్టెంబర్ 3వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. సెర్ప్ సీఈవో ఆదేశాల మేరకు విశా ఖపట్నం జిల్లాలోనూ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో పెన్షన్ల పంపిణీ కొనసాగుతుందని పేర్కొన్నారు.ఇప్పటివరకు పెన్షన్లు అందుకోని లబ్ధిదారులకు పొడిగించిన గడువులోగా పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలని డీఆర్డీఏ పీడీ, యూసీడీ పీడీ, ఎంపీడీవోలు, జోనల్ కమిషనర్లను కలెక్టర్ ఆదేశించా రు. మిగిలిన బ్యాలెన్స్ పెన్షన్లను సెప్టెంబర్ 3లోగా అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలని సూచించారు.

పెన్షన్ల పంపిణీ ప్రక్రియను అధికారులు నిరంతరం పర్యవేక్షి స్తూ, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి నిర్ణీత గడువులోగా పెన్షన్ అందేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# పంచాయతీకి ప్రత్యేక అధికారి నియామకం!

## 'ప్రత్యేక అధికారి ఏరీ..? పంచాయతీ పాలన గాలికే!' కథనంపై అధికారుల తక్షణ స్పందన


PEN POWER 24 NEWS పెన్ పవర్ తెలుగు దిన పత్రిక ప్రశ్నించడం మన హక్కు

ప్రత్యేకాధికారి ఏరీ..? పంచాయతీ పాలన గాలికే!

- ప్రజా సమస్యలు పట్టవా..? జీకే వీధి పంచాయతీపై ఉన్నతాధికారుల నిర్లక్ష్యం!
- తక్షణమే ప్రత్యేకాధికారిని నియమించాలని వైసీపీ నేత అంజి డిమాండ్

గూడెంకొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు 30: జీకే వీధి పంచాయతీకి ప్రత్యేకాధికారిని నియమించకపోవడంతో స్థానిక పాలన అస్తవ్యస్తంగా మారిందని వైసీపీ సీనియర్ నాయకుడు అరికట్ల ఆంజనేయులు (అంజి) ఆరోపించారు. పంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగిసి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ప్రత్యేకాధికారిని నియమించకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మండల కేంద్రంగా ఉన్న జీకే వీధి పంచాయతీకి ప్రతిరోజూ వివిధ పనుల నిమిత్తం ప్రజలు వస్తుంటారని, అయితే సంబంధిత అధికారి అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ధ్రువీకరణ పత్రాలు, ఇతర అత్యవసర పంచాయతీ సేవల కోసం వచ్చే ప్రజలు నిరాశతో వెనుదిరగాల్సి వస్తోందని పేర్కొన్నారు.పంచాయతీ పరిధిలో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు తదితర కనీస సౌకర్యాల పర్యవేక్షణ సక్రమంగా జరగడం లేదని అంజి ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించే ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో జీకే వీధి పంచాయతీ విషయంలో ఎందుకు జాప్యం జరుగుతోందో ఉన్నతాధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్, సంబంధిత పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి జీకే వీధి పంచాయతీకి పూర్తిస్థాయి ప్రత్యేకాధికారిని నియమించి, స్థానిక పరిపాలనను గాడిలో పెట్టాలని అంజి కోరారు.

epaper.penpower.in | 2026-08-31 | Page: 3
For more details, visit epaper.penpower.in



పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబరు 2:** గూడెంకొత్తవీధి మండల కేంద్ర పంచాయతీలో "ప్రత్యేక అధికారి ఏరీ..? పంచాయతీ పాలన గాలికే!"అంటూ లిపెన్ పవర్ దినపత్రికలో ప్రచురితమైన కథనంపై అధికార యంత్రాంగం తక్షణమే స్పందించింది. పంచాయతీలో ప్రత్యేక అధికారి లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, నిలిచిపోయిన అభివృద్ధి పనులు, పాలనాపరమైన సమస్యలను ఆధారాలతో సహా పెన్ పవర్ వెలుగులోకి తీసుకురావడంతో ఉన్నతాధికారులు సత్వర చర్యలు చేపట్టారు.కథనంపై సానుకూలంగా స్పందించిన అధికారులు గూడెంకొత్తవీధి పంచాయతీ ప్రత్యేక అధికారిగా మండల వ్యవసాయ అధికారి సురేష్‌ను నియమిస్తూ తక్షణ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో కొంతకాలంగా ప్రత్యేక అధికారి నియామకం కోసం ఎదురుచూస్తున్న పంచాయతీ ప్రజలకు ఊరట లభించింది.మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఏఓ సురేష్‌కు గూడెంకొత్తవీధి పంచాయతీ ప్రత్యేక అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇకపై పంచాయతీ పరిపాలనను పర్యవేక్షిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నారు. నిలిచిపోయిన అభివృద్ధి పనులకు కూడా కదలిక వచ్చే అవకాశం ఉందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ప్రజా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం లభించేలా పెన్ పవర్ కృషి చేసిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెన్ పవర్ కథనం వల్లే ఇన్నాళ్లకు తమ పంచాయతీకి మోక్షం లభించింది"అంటూ వైసీపీ సీనియర్ నాయకుడు అరికట్ల ఆంజనేయులు (అంజి)తో పాటు స్థానిక గిరిజనులు, ప్రజలు పెన్ పవర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే కాకుండా, వాటి పరిష్కారానికి కదలిక తీసుకురావడంలో మీడియా పాత్ర కీలకమని పలువురు పేర్కొన్నారు. ప్రత్యేక అధికారి నియామకంతో పంచాయతీలో పాలన గాడిలో పడి, ప్రజలకు మెరుగైన సేవలు అందాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

# అగ్నివీర్ కొలువుల కోసం నేటి నుంచి ఆర్మీ ర్యాలీ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబర్ 02 :** అగ్నివీర్ పథకం కింద విశాఖపట్నంలో నిర్వహించనున్న ఆర్మీ నియామక ర్యాలీ నేటి అర్ధరాత్రి నుంచి ప్రారంభం కానుంది. ఈ నెల 20వ తేదీ వరకు ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జరిగే ఈ ర్యాలీకి ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల నుంచి సుమారు 10,350 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ర్యాలీకి వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, లైటింగ్, మరుగుదొడ్లు, బారికేడింగ్ వంటి మౌలిక సదుపాయాలను సిద్ధం చేశారు. ఆర్.కె. బీచ్ రోడ్డులోని ఎన్టీఆర్ సర్కిల్ నుంచి 1.6 కిలోమీటర్ల మేర రన్నింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేశారు.అభ్యర్థుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్, భద్రతా చర్యలు చేపట్టా రు. ర్యాలీ ప్రాంగణంతో పాటు రన్నింగ్ సైట్ వద్ద వైద్య బృం దాలు, అంబులెన్సులను అందుబాటులో ఉంచారు. అగ్నిప్ర మాదాల నివారణకు ఫైర్ టెండర్‌ను, విద్యుత్ అంతరా యాలను నివారించేందుకు జనరేటర్లను సిద్ధంగా ఉంచారు.

జిల్లా యంత్రాంగం, ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్, పోలీస్, జీవీఎం సి, రెవెన్యూ, విద్యుత్, వైద్యారోగ్య శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అభ్యర్థులు తమకు కేటాయించిన తేదీ, సమయానికి ర్యాలీ ప్రాంగణానికి చేరుకుని అర్హత పత్రాలు, ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఇతర అవసరమైన డాక్యుమెంట్లతో హాజరుకావాలని అధికారులు సూచించారు.ర్యాలీ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ మాట్లాడుతూ, నియామక ర్యాలీని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

రాత్రి 11 నుంచి ట్రాఫిక్ ఆంక్షలు

ఆర్మీ నియామక ర్యాలీ నేపథ్యంలో ఆగస్టు 2 నుంచి 20వ తేదీ వరకు ప్రతిరోజూ రాత్రి 11 గంటల నుంచి ఉదయం 7 గం టల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. పార్క్ హోటల్ జంక్షన్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ఇరువైపులా వాహనాల రాకపోకలను అనుమతించరు.

ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ట్రాఫిక్ ఆంక్షలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ మార్గాలను వినియో గించుకోవాలని అధికారులు సూచించారు. ర్యాలీ సజావుగా సాగేందుకు ప్రజలు, వాహనదారులు సహకరించాలని జిల్లా యంత్రాంగం కోరింది.

# తల్లికి వందనం డబ్బులు అకౌంట్లో జమకాన్ని పరిస్థితి.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి



**కుటుంబ సభ్యుల ఆవేదన.**

**ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం అంటున్న వైసిపి నాయకులు.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 02.**అన్ని అర్హతలు ఉన్నా తల్లికి వందనం సున్నా అనే విధంగా ప్రస్తుత కూటమి ప్రభుత్వ పరిస్థితి మారిందని, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు చెబుతున్న తల్లికి వందనం పథకానికి సంబంధించి అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఓ కుటుంబానికి తల్లికి వందనం డబ్బులు అకౌంట్లో జమ కాలేదని, దీంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు అల్లూరి జిల్లా వైసిపి జేసిఎస్ కోఆర్డినేటర్ అరబీరు జగబంధు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.. మండలంలో గల జోలపుట్టు గ్రామ పంచాయతీకి చెందిన జోలపుట్టు గ్రామస్తుడు కిలో దాసు, కృష్ణవేణి దంపతులకు ఆరుగురు పిల్లలు ఉన్నారని, వారు జోలపుట్ లోని వివిధ పాఠశాలలో చదువుతూ, అన్ని అర్హతలు ఉన్నప్పటికీ తల్లికి వందనం డబ్బులు తల్లి అకౌంట్లో జమ కాలేదు అన్నారు. వారి వివరాలు 1. కిలో అనిల్-9వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జోలాపుట్. 2.కిలో సునీల్ 7వ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జోలాపుట్. 3.కిలో స్వాతి, 6వ తరగతి, ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల, జోలాపుట్. 4. కిలో గీత 4వ తరగతి, ఎంపీపీ ఎస్, జోలాపుట్, 5. కిలో గంగోత్రి 2వ తరగతి ఎంపీపీఎస్, జోలాపుట్. 6. కిల్లో ఇందు ఒకటో తరగతి ఎంపీపీ ఎస్ జోలాపుట్ లో చదువుతున్నారన్నారు. దీనిపై సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ కు వివరణ అడిగినప్పుడు అన్ని రకాల అర్హతలు కలిగి ఉన్నట్లు తెలిపారని ఆయన వెల్లడించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే తల్లికి వందనం డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమ కాలేదని, లబ్ధిదారులకు తక్షణమే ప్రభుత్వం తల్లికి వందనం డబ్బులు వారి అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజలను మభ్య పెట్టడం సరికాదని వైసిపి నేత ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జోలపుట్టు పంచాయతీ మాజీ సర్పంచ్ దొర నీలకంఠం, ఎండి సులేమాన్, వైసిపి నాయకుడు భజంగి భగత్ రాం బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మహానేత వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

**ఎమ్మెల్యే మత్స్యరస విశ్వేశ్వరరాజు**

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు, పెన్ పవర్, సెప్టెంబరు 2:** దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా పాడేరు జిల్లా కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. పాడేరు శాసనసభ్యులు, అల్లూరి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు పార్టీ నాయకులతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు పాలు, రొట్టెలు పంపిణీ చేసి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు మాట్లాడుతూ.. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ప్రజాప్రస్థానం పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకుని, 2004--2009 మధ్య ముఖ్యమంత్రిగా ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, 108, జలయజ్ఞం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని గుర్తుచేశారు. పేదల సంక్షేమానికి పెద్దపీట వేసి ప్రజల గుండెల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిలో విఫలమైందని విమర్శించారు. రానున్న రోజుల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని, ప్రజలకు సంక్షేమ పాలన అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు కురూస పార్వతమ్మ, మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, నుర్మని మత్యకొండం నాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కూతంగి సూరిబాబు, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి భూసారి కృష్ణారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు సీధరి మంగ్లన్నదొర, వంజారి సీతారాం నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు శరభ సూర్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు కిల్లో ఊర్వశి రాణి, మాజీ ఏఎంసీ చైర్మన్ లకే రామసత్యవతి తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే పలువురు ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించారు.



## ఘనంగా బిషప్ కె.ఆర్. సింగ్ 71వ జన్మదిన వేడుకలు



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబరు 2:** గూడెంకొత్తవీధిలోని నతన్యా చిల్డ్రన్ హోమ్‌లో నాతన్య సంఘాల జాతీయ అధ్యక్షులు బిషప్ కె.ఆర్. సింగ్ యొక్క 71వ జన్మదినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గూడెంకొత్తవీధి, సీలేరు, చింతపల్లి, కొయ్యూరు, జి.మాడుగుల, ఒడిశా, జముడం తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో పాస్టర్లు, క్రైస్తవ సహోదరులు హాజరై బిషప్ కె.ఆర్. సింగ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం నుంచి బైబిల్ కాలేజ్ ప్రిన్సిపాల్ జాను బాబు, సురేష్, స్టీవెన్, వైస్ బిషప్ పద్మాకర్ రావు, యాకోబు, సుందర్ రావు, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు వి. తిమోతి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిషప్ కె.ఆర్. సింగ్ యొక్క సేవలను కొనియాడుతూ, ఆయన మరెన్నో సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ప్రజలకు, సమాజానికి ఆధ్యాత్మిక సేవలు అందించాలని పలువురు ఆకాంక్షించారు. వేడుకలకు హాజరైన పాస్టర్లు, క్రైస్తవ సహోదరులు మరియు అతిథులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు, వందనాలు తెలిపారు. ఆధ్యాత్మిక సందేశాలు, ప్రార్థనల మధ్య జన్మదిన వేడుకలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా సాగాయి.

## వైయస్సార్ ఆశయాలే స్ఫూర్తిగా ముందుకు సాగుతాం

- జీకే వీధిలో ఘనంగా వైయస్సార్ 17వ వర్ధంతి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, సెప్టెంబరు 2:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని జీకేవీధి మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. వైసీపీ మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంకిపాటి గిరిప్రసాద్ మాట్లాడుతూ వైఎస్సార్ మరణించి 17 సంవత్సరాలు గడిచినా ఆయన జ్ఞాపకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్సార్ ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు. జీకేవీధి ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ వైఎస్సార్ సంక్షేమం, అభివృద్ధికి ఒక అడుగు వేస్తే ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండు అడుగులు ముందుకు వేసి నవరత్నాల పేరుతో అనేక సంక్షేమ, అభివృద్ధి, ఉపాధి కార్యక్రమాలను అమలు చేశారని అన్నారు. వైఎస్సార్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే రైతులకు ఉచిత విద్యుత్ అందించేందుకు వైఎస్సార్ తొలి సంతకం చేశారని గుర్తుచేశారు. రైతులు, పేదల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేసిన వైఎస్సార్ ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లోత దేముడు, ఎంపీటీసీలు కొర్రా రాజులమ్మ, మొట్టడం సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు వంతల అరుణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శులు వంతల చంటిబాబు, పాంగి చందర్‌రావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కంకిపాటి నారాయణ, మాజీ జడ్పీటీసీ మచ్చల మత్యరాజు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ పంచాయతీల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

- పాడేరులో భారీ ర్యాలీ..
- జనసేనలోకి పలువురు నాయకులు, కార్యకర్తల చేరిక



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్, సెప్టెంబరు 2:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పాడేరులో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర జానపద కళలు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య సారథ్యంలో జనసేన నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను వైభవంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో జనసేన కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషిని పలువురు కొనియాడారు. ప్రజా సేవలో తనదైన ముద్ర వేస్తూ, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షించారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని జనసేన నాయకులు, అభిమానులు ఆకాంక్షించారు.

**జనసేనలోకి పలువురి చేరిక**

ఈ సందర్భంగా జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ నాయకత్వానికి ఆకర్షితులై దారకొండ, జి.మాడుగుల, పాడేరు మండలాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. వారికి పార్టీ నాయకులు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో కార్యక్రమం మరింత ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉపాధ్యక్షురాలు కిట్లంగి పద్మ, అధికార ప్రతినిధి దివ్యాలత, సీనియర్ నాయకులు సిదారి రామూర్తి, అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్, కార్యదర్శి సీతారామ్, సోషల్ మీడియా కన్వీనర్ సాలేబు అశోక్, అంకిత్, రమేష్ నాయుడు, పవన్ నగేష్, తల్లే త్రిమూర్తులు, శివాజీ, రమేష్ రాంబాబు, ఈశ్వరరావు, శోభన్, భీమన్న, బాలు, ఇమ్మానియేల్, వసుపరి ప్రసాద్, వంశీకృష్ణ, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు డాక్టర్. వైయస్ రాజశేఖర్ రెడ్డి.

**సంక్షేమ సామ్రాట్, మహానేత 17వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహణ.**




**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 2.** దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షుడు పాంగి గణబాబు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, ఎస్టీ విభాగం అధ్యక్షుడు జల్లి సుధాకర్ లు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రాలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ప్రజా ప్రస్థానం ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని 2004 నుండి 2009 వరకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, 108 సేవలు, జలయజ్ఞం వంటి బృహత్తర కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆయన చేసిన కార్యక్రమాలను నేటికీ ప్రజలు మరిచిపోలేదన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలు ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నాయన్నారు. ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్లో గుండెల్లో రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయుడిగా మిగిలారన్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతన్నలకు అండగా నిలిచేందుకు రుణమాఫీని అమలు చేసి పంట పెట్టుబడుల కోసం తక్కువ వడ్డీకే రుణాలను అందించారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రతిభావంతులైన విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక విద్యను అందించడానికి బాసర, నూజివీడు, ఇడుపులపాయలలో త్రిబుల్ ఐటీ(ఐఐ ఐ టి )క్యాంపస్లను స్థాపించారు అన్నారు. డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కేవలం మూడు శాతం వార్షిక వడ్డీ రేటు తో పావలా వడ్డీకే రుణాలు అందించారన్నారు. అభ్యాసం పేరుతో 60 ఏళ్లు దాటిన మహిళలకు సామాజిక భద్రత ఉండాలని నెలవారి పింఛన్ భీమా మరియు పెన్షన్ పథకాన్ని అందించారన్నారు. రాజీవ్ ఉద్యోగ శ్రీ ద్వారా నిరుద్యోగ యువతకు ప్రైవేటు పరిశ్రమలలో మరియు వివిధ రంగాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు అన్నారు. ఇటువంటి సంక్షేమ కార్యక్రమాల వల్లే డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తెలుగు ప్రజల గుండెల్లో సంక్షేమ సామ్రాట్ గా ప్రజానాయకుడిగా చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎ యార్డ్ మాజీ చైర్మన్ జల్లి హలియా రాణి, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి గంగన్న పడాల్, మాజీ సర్పంచులు దురియా పుష్పలత, కొర్ర బలరాం, మండల మాజీ అధ్యక్షుడు మోరి రవి వైయస్సార్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతపల్లిలో చేయూత వారియర్స్ నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన.

**స్వచ్ఛందంగా తరలివచ్చి, రక్తదానం చేసిన యువత.**

**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 2.** చింతపల్లి మండలం లో చేయూత వారియర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. బుధవారం స్థానిక ఆర్ అండ్ బి ఆఫీసు ఆవరణలో ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి స్థానిక ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నీలవేణి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం స్వచ్ఛందంగా స్థానిక యువకులు, జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు తరలివచ్చి రక్తాన్ని దానం చేయడంతో రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు. చేయూత వారియర్స్ తలపెట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని పలువురు అభినందించారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో భవిష్యత్తులో చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేయూత వారియర్స్ సభ్యులు దూనబోయిన రమణ, కిముడు కృష్ణమూర్తి, శేశెట్టి గోవిందు, గిరి, దాము, సాయిరాం, శివ, వర్తక సంఘం ప్రతినిధి పెదిరెడ్ల బేతాళుడు తదితరులు పాల్గొన్నారు.



## 12 వ వార్డు లో మహానేత వైఎస్ఆర్ 17 వ వర్ధంతి కార్యక్రమం

**నేతాజీనగర్ లో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు.. మహిళలకు చీరల పంపిణీ**



**విశాఖ తూర్పు,పెన్ పవర్, సెప్టెంబర్ 2** దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖరరెడ్డి,17వ వర్ధంతి సందర్భంగా 12 వ వార్డు నేతాజీనగర్ లోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళుల కార్యక్రమం ఘనంగా జరిగింది.

12 వ వైసిపి వార్డు అధ్యక్షులు మొల్లి హేమంత్ ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహిళలు, వృద్ధులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ విభాగ కార్యదర్శి కన్నేటి సుబ్బారెడ్డి, ప్రచార కార్యదర్శి వీ.జ్యోతి ప్రకాష్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి అర్జున్, సీనియర్ నాయకులు ముద్దాడ పాపారావు, వార్డు నాయకులు సుజాత, బంధం శ్రీను,మొల్లి కిరణ్, బొట్టా కనకరాజు,బొర్రా సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ లేని ఆటోలు నడిపితే చర్యలు

**వారం రోజుల్లో నంబర్ ఏర్పాటు చేసుకోవాలి: ఎస్సై సురేశ్**



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, సెప్టెంబరు 2 :** జీకేవీధి మండలంలో రిజిస్ట్రేషన్ లేకుండా ఆటోలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై సురేశ్ హెచ్చరించారు. బుధవారం జీకేవీధిలో ఆటో యూనియన్ నాయకులు, ఆటో యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో తిరిగే ప్రతి ఆటోకు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ నంబర్ ఉండాలని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ లేని ఆటో యజమానులు వారం రోజుల్లోగా నంబర్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిర్ణీత గడువులోగా నిబంధనలు పాటించని వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్సై సురేశ్ సూచించారు. సమావేశంలో ఆటో యూనియన్ నాయకులు, వాహన యజమానులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే అనర్థాలను ఎదుర్కొనవచ్చు.

- మహిళల భద్రత, గంజాయి నిర్మూలన వంటి వాటిలో ప్రజలదే కీలక పాత్ర.
- రహదారి నిబంధనలు పాటించకుంటే ప్రాణాలకే ప్రమాదం.
- చింతపల్లి ఎస్సై జి. వీరబాబు.




**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 2.**

సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణకు ప్రజల సహకారం అత్యంత అవసరమని చింతపల్లి ఎస్సై జి వీరబాబు అన్నారు. బుధవారం స్థానిక వారపు సంతలో మహిళల భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని తెలియజేస్తూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జి వీరబాబు మాట్లాడుతూ మహిళల భద్రతకు పోలీస్ శాఖ అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. మహిళల భద్రత విషయంలో, మహిళలపై లైంగిక వేధింపులు, చిన్నపిల్లలపై అత్యాచారాలు, మహిళల అక్రమ రవాణా గురించి తెలియజేశారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే ఆకతాయిలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలకు అసాంఘిక వ్యక్తుల ద్వారా ఏమైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా పోలీస్ స్టేషన్లో సంప్రదించవచ్చునన్నారు. అలాగే మత్తు వ్యామోహం లో పడి జీవితాలను యువత నాశనం చేసుకోవద్దని ఇతవు పలికారు. చుట్టుపక్కల ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగినట్లు గమనించినట్లయితే స్థానిక పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయవచ్చును అన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రాణ నష్టాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి అతివేగంతో వాహనాలు నడపడం మైనర్ల చేతికి వాహనాలు ఇవ్వడం వంటి నిర్లక్ష్య చర్యల వల్లే నిండు ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయన్నారు. నేర రహిత సమాజం కోసం పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలను, పోలీసులు పడుతున్న శ్రమను ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా తీసుకొని సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నాగేశ్వరరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


# కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ను గిరిజన ప్రాంతంలోనే నిర్మించాలి.

- **గిరిజన నిరుద్యోగులకు అవకాశాలు కల్పించాలి.**
- **జడ్పీటిసి పోతురాజు బాలయ్య డిమాండ్.**

**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 2.** అనకాపల్లి జిల్లా, మాకవరపాలెం మండలం, శెట్టిపల్లిలో కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణానికి ప్రభుత్వం 10 కోట్ల రూపాయలు మంజూరు చేయడాన్ని చింతపల్లి జడ్పీటిసి పోతురాజు బాలయ్య తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన స్థానిక పత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ కాఫీ పంట విరివిగా పండే అల్లూరి సీతారామరాజు జిల్లాలో కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ను పెట్టకుండా మైదాన ప్రాంతమైన అనకాపల్లి జిల్లాలో పెట్టడంలో ఆంతర్యం ఏమిటని ఆయన కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. గిరిజన ప్రాంతంలో ఎటువంటి పరిశ్రమలు లేక గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధులు లేక అల్లాడుతుంటే ఇక్కడ ఏర్పాటు చేయవలసిన కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ మైదాన ప్రాంతమైన అనకాపల్లి జిల్లాలో పెట్టడంలో ఆంతర్యాన్ని ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి గిరిజనులంటే చిన్నచూపు వివక్ష ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. గిరిజన ప్రాంతంలో గిరిజన యువతకు ఉపాధి మార్గాలు చూపవలసిన అధికారులు ఆ దిశగా ఎందుకు ఆలోచనలు చేయడం లేదని అధికారులకు నిజంగా గిరిజనులు, గిరిజన ప్రాంతం పై చిత్తశుద్ధి ఉంటే కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ను మైదాన ప్రాంతానికి తరలించుకుపోయేవారు కాదన్నారు. కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ గిరిజన ప్రాంతంలో పెట్టి ఉంటే ప్రత్యక్షంగా సుమారు 1000 మంది నిరుద్యోగ గిరిజన యువతి యువతకు ఉపాధి దొరికి ఉండేదని పరోక్షంగా ఇంకొంతమందికి ఉపాధి అవకాశాలు కలిగేవని ఆయన అన్నారు. కొద్ది రోజుల క్రితం సాక్షాత్తు సభాపతి అయ్యన్నపాత్రుడు కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ తన ఈ నియోజక వర్గంలో ఏర్పాటు చేసుకొని నియోజకవర్గానికి చెందిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని అల్టిమేట్ జారీ చేశారన్నారు. దీనిని బట్టి ఆలోచన చేస్తే ఒక్క గిరిజనుడికి కూడా ఆ యూనిట్లో ఉపాధి దొరికే అవకాశం లేదని తేటతెల్లమవుతుందన్నారు.

అహర్నిశలు చెమటోడ్చి కష్టపడి కాఫీ పండించేది గిరిజనులు అయితే, ఉపాధి పొందేది మాత్రం మైదానవాసులా అని ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజుల్లో సభాపతి అయ్యన్న తో కలిసి గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కాఫీ ప్రాసెస్ యూనిట్ ను శంకు శంకుస్థాపన చేస్తారనన్నారు. గుమ్మడి సంధ్యారాణి గిరిజన మంత్ర లేక గిరిజన ద్రోహ అని అన్నారు. గిరిజన మంత్రి వలన గిరిజన సమాజం చాలా నష్టపోతుందన్నారు. ఒక మంత్రిగా కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ అధిష్టానం ఒప్పించి అల్లూరి జిల్లాలో స్థాపించలేని అసమర్థత మంత్రి అని, ఇలాంటి మంత్రి వలన గిరిజనులకు ఒరిగిందేమీ లేదన్నారు. జీవో నెంబర్ 3, 1/70 పై పోరాటం, మారికవలస విద్యార్థుల తరలింపు, కాఫీ ప్రాసెసింగ్ యూని ట్ మైదాన ప్రాంతాలకు తరలింపు వీటిపై కూటమి నాయకుల స్పందన ఏమిటని ఆయన ప్రశ్నించారు. వీరికి గిరిజన సమస్యలు పట్టవా అని ఆయన ఎద్దేవా చేశారు. గిరిజన ప్రాంతంలో గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దొరకాలంటే కాఫీ ప్రాసెసింగ్ యూనిట్లు, పరిశ్రమలు ప్రభుత్వమే నెలకొల్పాలనె ప్రధాన డిమాండ్ తో మరో ఉద్యమానికి కార్యాచరణ చేయాలని గిరిజన మేధావులను ఆయన కోరారు. కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ను గిరిజన ప్రాంతంలోనే నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.




## స్థానిక సంస్థల ఎన్నికల్లో "బిజెపి" ని గుర్తించాలి...!

- **ఎంపీటీసీ, సర్పంచ్ లు బిజెపికి కేటాయించాలి...!**
- **బిజెపి మండల అధ్యక్షులు సంపరి శివకుమార్ డిమాండ్**



**కొయ్యూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 2:** మండలంలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి పార్టీని గుర్తించి సర్పంచ్ ఎంపీటీసీ స్థానాలు బిజెపికి కేటాయించాలని బిజెపి మండల అధ్యక్షులు సంపరి శివకుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని బుధవారం జరిగిన మండల బాడీ అత్యవసర సమావేశానికి విచ్చేసిన పాడేరు ఇంచార్జ్ గిడ్డిస్వరికి లికిత పూర్వకంగా దరఖాస్తు అందించారు. మండలంలో 14 ఎంపీటీసీ స్థానాలు ఉండగా అందులో నాలుగు లేదా ఐదు అభ్యర్థులను ప్రకటించాలని, అలాగే 33 సర్పంచ్ స్థానాల్లో ఏడు లేదా ఎనిమిది స్థానాలు బిజెపి పార్టీకి ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు మచ్చల మంగ తల్లి, మేడి బోయిన చక్కరరావు (చిన్న) తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి 20 మంది కార్యకర్తలు టీడీపీ లో చేరిక.



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 2:** కొయ్యూరు మండలంలోని టీడీపీ పార్టీ బలోపేతం అవుతుంది. పాడేరు నియోజక వర్గ టీడీపీ ఇంచార్జి మరియు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎంవీవీ ప్రసాద్, కిల్లు రమేష్ నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు కాకురి చంద్రరావు, మాజీ జడ్పీటీసీ శ్రీరామూర్తి తదితరుల ఆధ్వర్యంలో బుధవారం కొయ్యూరు లో నిర్వహించిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో వైసీపీ నుంచి 20 మంది కార్యకర్తలు టీడీపీ జెండా కప్పుకున్నారు. ఆడాకుల, కంఠరం, ధర్మవరం గ్రామాలకు చెందిన 20 మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు.ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే మరియు ఇంచార్జి గిడ్డి ఈశ్వరి చే పార్టీ కండువాలను కప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో ప్రభుత్వ విప్.



**గుమ్మలక్ష్మీపురం సెప్టెంబర్ 02 పెన్ పవర్.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను బుధవారం నాడు గుమ్మలక్ష్మీపురంలోని కురుపాం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రాష్ట్రఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో,సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని,రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేసే శక్తి,సామర్థ్యాలు ఆయనకు కలగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషి మరింత విజయవంతం కావాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొని పవన్ కళ్యాణ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మండలంలో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.



**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 2.** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను చింతపల్లి లో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు వంతల బుజ్జి బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ సీనియర్ నాయకులు వంతల సుబ్బారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న తరుణంలో గిరిజన ఆదివాసి ప్రజలు డోలిమోతలతో ఆసుపత్రికి ప్రయాణిస్తున్న సమయంలో, ఉపముఖ్యమంత్రి మన్యం గిరిజన ప్రాంత ప్రజలకు అడవి తల్లి బాట, పల్లె పండుగ కార్యక్రమాలతో కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేసిన ఘనత జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ది అన్నారు. ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో గిరిజన ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. అనంతరం భారీగా వాహన ర్యాలీ, రక్తదానం వంటి కార్యక్రమాలను జనసైనికులు నిర్వహించారు. అనంతరం కేక్ ను కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఏఎంసీ డైరెక్టర్ కిముడు కృష్ణమూర్తి, సీనియర్ నాయకుడు వంతల బాబురావు, మండల కోఆర్డినేటర్ వంతల రాజు బాబు, మర్రి మనోహర్, తాంబేలు బాలకృష్ణ,, గేమ్మెల్ పాల్స్, వంతల శ్రీనివాస్, ముట్టడం బాలరాజు, గుంట రాజబాబు, సన్యాసిరావు, పాంగి కృష్ణ, ప్రసాది దిలీప్ కుమార్, చల్లంగి రవితేజ, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్యాప్ ఏరియాలో రెవెన్యూ పట్టాల సమస్యను తక్షణమే పరిష్కరించాలి.



- **గిరిజనులకు సత్వర న్యాయం చేయాలి.**
- **తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత.**
- **గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి.**

**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 2.** గ్యాప్ ఏరియాలో ఉన్న రెవెన్యూ పట్టాల సమస్యను తక్షణమే పరిష్కరించాలని చింతపల్లి తహసిల్దార్ త్రివేణి హనుమంతుని కోరినట్లు ఆదివాసీ గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం, గొంది పాకల పంచాయతీ పరిధిలోని రోలుగుంట, తాడిపాలెం గ్రామాలకు చెందిన సుమారు 50 మందికి పైగా గ్రామస్తులకు 2004లో రెవెన్యూ పట్టాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆయా పట్టాలకు సంబంధించిన ఖాతా నెంబర్లను వెబ్సైట్లో పరిశీలిస్తే సర్వే నెంబర్లు భూమి విస్తీర్ణం వంటి వివరాలు కనిపించడం లేదని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు అన్నారు. ఏడాది క్రితం మీ సేవలో పట్టా నెంబర్లను చూసినప్పుడు సర్వే నంబర్లు, భూమి విస్తీర్ణం తోపాటు వన్ బి రికార్డులు కూడా కనిపించేవని, ప్రస్తుతం అవేమీ కనిపించడం లేదని గ్రామస్తులు తెలిపారు అన్నారు. ఈ విషయమై స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్పిస్తూ వివరాలను కోరినట్లు తెలిపారు. సంబంధిత భూములు గ్యాప్ ఏరియా పరిధిలో ఉన్నందున రికార్డుల వివరాలు చూపించడం లేదని తహసిల్దార్ తెలిపారు అన్నారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని తహసిల్దార్ తెలిపారు అన్నారు. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చినట్లయితే గ్యాప్ ఏరియా ను రి సర్వే చేసి అర్హత ఉన్న వారికి రెవెన్యూ పట్టాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని, పై అధికారుల ఆదేశాలు లేకుండా తాము ఏమీ చేయలేమని చెప్పినట్లు ఆయన తెలిపారు. గ్యాప్ ఏరియా భూముల సమస్యపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రీ సర్వే చేసి గతంలో పట్టాలు పొందిన గ్రామస్తులకు భూములకు సంబంధించిన రికార్డులను పరిశీలించి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పి మోహన్ రావు, ఎంపీటీసీ టీ లింగన్న రావు, పిసా సెక్రటరీ, పట్టాదారులు కే సుబ్బారావు, పీ బోడి దొర, సోమరాజు, పి కృష్ణ, వి మోహన్ రావు, కే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేస్తే పార్టీ విజయం తథ్యం...!



**టీడీపీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే "గిడ్డి ఈశ్వరి" పిలుపు.**

**కొయ్యూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 2 :** రానున్న స్థానిక ఎన్నికల్లో అంతా కలిసికట్టుగా పనిచేస్తే మండలంలో మెజార్టీ స్థానాల్లో టీడీపీ గెలుచుకోవడం తథ్యం అని ఇందుకోసం ఇంటింటికి వెళ్లి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేరవేతపై చెప్పిందని పాడేరు నియోజక వర్గ టీడీపీ ఇంచార్జి మరియు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పిలుపు నిచ్చారు. కొయ్యూరు మండల టీడీపీ పార్టీ అత్యవసర సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తల హర్షధ్వనుల మధ్య గిడ్డి ఈశ్వర ఇక్కడ కు హాజరైన వందల సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలను చూసిన ఆమె అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు అండగా నిలిచి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎక్కడ వెనుకాడలేదని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ఈ కూటమి ప్రభుత్వం మరో 15 ఏళ్ల పాటు ఉండాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇప్పటికే ప్రకటన చేస్తూ కూటమి నాయకులాంతా కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చిన నేపథ్యంలో అదే స్ఫూర్తితో ఈ మండలంలో జనసేన, బీజేపీ, టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు అంతా కలిసి ఒకే వేదికగా తలపెట్టిన లక్ష్యాన్ని సాధించాలని ఆమె అన్నారు.ఈ ధపా మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీలలో ఎంపీటీసీ లు , సర్పంచ్ లు గెలిచితీరాలని టీడీపీ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి పిలుపు నిచ్చారు. రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఎంవివి ప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఎన్ని రకాలుగా ప్రచారం చేసినా ఇప్పుడు ఇక్కడ కనిపిస్తున్న ఐక్యత తో స్థానిక ఎన్నికల్లో 33 పంచాయితీల్లో సర్పంచ్ లు,14 ఎంపీటీసీ స్థానాలను గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త నాయకుడు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఇందుకోసం మనమంతా ఒక ప్రణాళిక తో వెళ్ళాలని అంతా కలిసి పనిచేస్తే విజయం సాధించడం కష్టమేమీ కాదన్నారు.ఈ సమావేశంలో టీడీపీ నాయకులు గాడి శ్రీరామ్మూర్తి, కొలుసింగి సత్యనారాయణ, తోట దొరబాబు, కాకురి చంద్రరావు, స్థానిక సర్పంచ్ పిటా సింహాచలం, దేవన్, పలువురు ఎంపీటీసీ లు సర్పంచ్ లు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సేవలలో మరింత పురోగతి సాధించాలి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ శ్రీకాకుళం, సెప్టెంబర్ 2:** పారిశుధ్య నిర్వహణ, సంక్షేమ పాఠశాలల విభాగంలో శ్రీకాకుళం జిల్లా రాష్ట్రంలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచి అగ్రస్థానాల్లో నిలవడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కొనియాడారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి బుధవారం కలెక్టరేట్ నుంచి అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన ఆయా మండలాల అధికారులతో మాట్లాడారు. పారిశుధ్య నిర్వహణలో 73.8 స్కోరుతో జిల్లా రాష్ట్రంలోనే 2వ స్థానంలో నిలిచిందని, సాంఘిక సంక్షేమ పాఠశాలలు 76.90 పాయింట్లతో 3వ స్థానం, చిన్నారుల సంరక్షణలో 84.3 స్కోరుతో 5వ స్థానంలో నిలిచాయని వెల్లడించారు. మిగిలిన రంగాలు, బీసీ సంక్షేమ హాస్టళ్ల నిర్వహణలోనూ మెరుగైన ఫలితాలు సాధించి మరింత పురోగతి సాధించాలని సూచించారు. ఖరీఫ్ సీజన్ కింద ఈ-పంట నమోదును వంద శాతం పూర్తి చేయాలని, అర్హులైన రైతులందరినీ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పరిధిలోకి తీసుకురావాలని తెలిపారు.

పాలనలో పారదర్శకత కోసం ఇ-ఆఫీస్ విధానాన్ని వంద శాతం అమలు చేయాలని, భౌతిక ఫైళ్ల కదలికను నిలిపివేయాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో గడువు దాటిన పిటిషన్లను 0.5 శాతం లోపునకు తీసుకురావాలని స్పష్టం చేశారు. వర్షాకాలం దృష్ట్యా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించకుండా ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించడంతో పాటు దోమల నివారణకు పొగ విసిరే యంత్రాల వినియోగాన్ని వేగవంతం చేయాలని తెలిపారు. ఓవర్ హెడ్ ట్యాంకులలో వంద శాతం క్లోరినేషన్ పూర్తి చేసి, నీటి నమూనాలను క్రమం తప్పకుండా ల్యాబ్ పరీక్షలకు పంపాలని ఇంజనీరింగ్ అధికారులను నిర్దేశించారు. సంక్షేమ హాస్టళ్లలో మరుగుదొడ్లు, తాగునీటి ప్లాంట్ల పనులు త్వరగా పూర్తి చేయాలని, అంగన్వాడీ కేంద్రాల్లో 6 నుండి 36 నెలల చిన్నారులకు అందించే పాలు, గుడ్ల నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని పిలుపునిచ్చారు.

## మొత్తీ కుటుంబానికి ఆశ కార్యకర్తలు 5వేలు ఆర్థిక సహాయం

- **ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందిన ఆశ కార్యకర్త మొత్తి.**
- **ఆశ కార్యకర్త పాదువ మొత్తి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలి.**
- **ఆశ కార్యకర్తల యూనియన్ నాయకులు శాంతమ్మ, జయసుధ, మహేశ్వరి.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 02.** మండలంలోని బరడ పంచాయతీ, పుచ్చేలి గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త పొదువ మొత్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సంగతి తెలిసిందే. బుధవారం లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల ఆశ కార్యకర్తల యూనియన్ నాయకులు కిముడు శాంతమ్మ, సీసా జయసుధ, మహేశ్వరి పుచ్చేలీ గ్రామంలో చేరుకొని కుటుంబానికి పరామర్శించారు. మృతిచెందిన ఆశ కార్యకర్త పొదువ మొత్తి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు 5వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఉంటూ అనారోగ్యంతో ఆమె మృతి చెందిందని, ప్రభుత్వం స్పందించి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆశ కార్యకర్తగా విధులు నిర్వహిస్తూ, వచ్చే చాలీచాలని వేతనాలతో కుటుంబానీ ఆమె పోషిస్తుందేరని, ఆమే హఠాన్మరణంతో కుటుంబం పెద్దదిక్కును కోల్పోయింది అన్నారు. ఆమే మరణం కుటుంబానికి తీరని లోటని, ప్రభుత్వం నుండి వచ్చే బెనిఫిట్స్ ఏదైనా ఆమె కుటుంబ సభ్యులకు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాగా పీహెచ్ పరిధిలోగల ఆశ కార్యకర్తలు చెరోకొంత వేసుకుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించడం హర్షించదగినది. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు ప్రహ్లాద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పెంటపాడు నల్లరాయి క్వారీకి పంచాయతీ అనుమతులు లేవు.

- అనుమతుల మంజూరు అధికారం పంచాయతీకి లేదన్న కార్యదర్శి.



**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 2.** చింతపల్లి పంచాయతీ పరిధిలోని పెంటపాడు నల్లరాయి క్వారీకి సంబంధించి తాము ఎవరికీ ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని చింతపల్లి పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ క్వారీలకు అనుమతులు మంజూరు చేసే అధికారం గ్రామ పంచాయతీకి లేదని ఆయన స్పష్టం చేశారు.

సంబంధిత అంశాలను జిల్లా స్థాయిలో మైనింగ్ శాఖ, జాయింట్ కలెక్టర్ పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. పెసా కమిటీ గానీ, గ్రామస్తులు గానీ స్వతంత్రంగా నిర్వహించే సమావేశాలతో పంచాయతీకి ప్రత్యక్ష ప్రమేయం ఉండదని తెలిపారు. అలాగే, ఆయా సమావేశాల్లో తీసుకునే నిర్ణయాలకు పంచాయతీ బాధ్యత వహించదని వివరించారు.

అయితే గ్రామస్తులు సమావేశమై ఏదైనా నిర్ణయం తీసుకుని, దానిని పంచాయతీ ద్వారా సిఫారసు చేయాలని కోరితే, ఆ సిఫారసును సంబంధిత ఉన్నతాధికారులకు పంపిస్తామని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది అంబేద్కర్ పాల్గొన్నారు.

## మహనీయుడు నీ అడుగుజాడలే మాకు ఆదర్శం: తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు

- 13 వ వార్డులో వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమం
- వైసిపి నాయకులు ప్రసంగి వాసు దంపతులు పేద మహిళలకు చీరలు పంపిణీ



**విశాఖ తూర్పు,పెన్ పవర్, సెప్టెంబర్ 2:** నియోజవర్గం 13 వ వార్డు ఆరిలోవ చివరి బస్టాప్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు,పార్టీ సీనియర్ నాయకులు గూడపాటి విక్టర్,అల్లంపల్లి రాజబాబు, వానపల్లి ఈశ్వరరావు, వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వైసిపి నాయకులు ప్రసంగి బాసు దంపతులు ఈ సందర్భంగా పేదమహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు సమన్వయకర్త చేతుల మీదుగా వారికి చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, నగర,వార్డ్, పరిధిలో వివిధ హోదాలు గల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## మాతృభాష ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- 26వేల వేతనాలు ప్రభుత్వం చెల్లించాలి.
- నో టీచర్ స్కూల్స్ లో విద్యను నిలబెడుతున్న మాతృభాష ఉపాధ్యాయులు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 02.** మాతృభాష ఉపాధ్యాయులను ఉద్యోగ భద్రత కల్పించాలని, పనికి తగ్గ వేతనాలు 26 వేల రూపాయలు చెల్లించాలని అల్లూరి జిల్లా మాతృభాష ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు కొర్ర గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల కళ్యాణ మండపంలో బుధవారం మాతృభాష ఉపాధ్యాయుల సంఘం మండల అధ్యక్షుడు పల్లుల వెంకటరమణ అధ్యక్షతన మాతృభాష ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న రూ.5 వేల అరకొర వేతనాలతో మాతృభాష ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయులు లేని పాఠశాలను మాతృభాష ఉపాధ్యాయులే నడుపుతున్నారని, రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పనిచేస్తున్న తమకు కనీస వేతనం రూ.26వేల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఏకోపాధ్యాయ పాఠశాలల్లో కూడా పిల్లలు ఎక్కువ మంది ఉన్న తరుణంలో మాతృభాష ఉపాధ్యాయులు ఎంతగానో తోడ్పాడుతున్నమన్నారు. ఒడియా, కొండ, కువి మొదలగు భాషలను పిల్లలకు అర్థమయ్యేలా బోధించడం వల్ల పిల్లలు సులభంగా నేర్చుకుంటూ, చదువు పట్ల ఆసక్తి చూపిస్తున్నారన్నారు. అయితే 5వేల రూపాయలతో ప్రభుత్వం తమకు వెట్టిచాకరి చేయిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మాతృభాష ఉపాధ్యాయులుగా సుమారుగా 8 సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ అదే వేతనాలతో కొనసాగించడం బాధాకరమన్నారు. ప్రస్తుతం నిత్యావసర ధరలు ఆకాశానంటుతున్న తరుణంలో ప్రభుత్వం అందించే వేతనాలు ఏ మూలకు సరిపోవడం లేదని, అయినప్పటికీ గిరిజన ప్రాంత పిల్లల చదువు ఆగకూడదనే బాధ్యతతో మేము అత్యంత దయానియా దుస్థితిలో కూడా పాఠశాలలను రెగ్యులర్ ఉపాధ్యాయుల మాదిరిగానే ఉదయం నుండి సాయంత్రం వరకు విధులు నిర్వహిస్తున్నమన్నారు. కావున ప్రభుత్వం స్పందించి శ్రమకు తగిన పారితోషికం ఇస్తూ ప్రత్యేక జీవో జారీ చేయాలని, ఒడిస్సా రాష్ట్రం మాదిరిగా రెగ్యులరైజేషన్ చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాతృభాష ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన వ్యక్తి వైఎస్సార్...!





## కంటారం, నల్లగొండ గ్రామంలో మహానేత వై. ఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి వేడుకలు

**కొయ్యూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 2 :** ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని జిల్లా వైఎస్ఆర్ పార్టీ ఉపాధ్యక్షులు గాడిసత్యనారాయణ, అభిప్రాయపడ్డారు. కొయ్యూరు మండలం వైఎస్ఆర్ పార్టీ నాయకులు కంటారం గ్రామంలో డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ...

ప్రజల కష్టాలను తెలుసుకునేందుకుపాదయాత్రగా పల్లెబాట పట్టి, ప్రజల జీవితాలను దగ్గరగా చూసిన నాయకుడు అధికారాన్ని ప్రజాసేవకు ఒక సాధనంగా మలిచి, పేదలు--రైతులు--బడుగు బలహీన వర్గాల జీవితాల్లో భరోసా నింపిన ప్రజా నాయకుడు మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని,ముఖ్యమంత్రిగా ఆయన అందించిన సుపరిపాలన, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు కోట్లాది ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేయడమే కాకుండా ఆరోగ్యం, విద్య, రైతు సంక్షేమం, సామాజిక భద్రతకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యత ప్రజా సంక్షేమ పాలనకు ఒక కొత్త నిర్వచనాన్ని ఇచ్చింది అని

ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా. ఆయన ఆశయాలు ప్రజల్లో సజీవంగా ఉన్నాయి అని ఆయన సేవల జ్ఞాపకాలు ప్రజల హృదయాల్లో పదిలం, ఆయనపై ప్రజల అభిమానం తరతరాలకు కొనసాగుతూనే ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అప్పన్న వెంకటరమణ , మాజీ మండల పార్టీ అధ్యక్షులు జల్లి బాబులు , మాజీ రాష్ట్ర బీసీ డైరెక్టర్ గాడి నాగమణి, బంది సుధాకర్ ,ధోని బాబ్జి, వేముల రమణ ,కాళ్లవనం బాబు ,పైల కృష్ణ , పైల శివ ,బొడ్డు నూక నాయుడు ,

బందారు రామస్వామి, బొడ్డు సత్యనారాయణ ,పెట్ల లావకుమార్ ,కొత్తనాయుడు ,బంటు బుజ్జి, పెట్లరమణ ,వానపల్లిమూర్తి ,వానపల్లిసత్తిబాబు, సిగ్గేసూరిబాబు , యాంపాటి చంటి ,ముకే వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

**నల్లగొండలో మహానేతకు నివాళులు:**

మండలంలోని నల్లగొండ లో వైసీపీ పార్టీ అధ్యక్షులు బిడిజన అప్పారావు ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిడిజన అప్పారావు మాట్లాడుతూ... పేదల సంక్షేమమే ధ్యేయంగా సాగిన ఆయన పాలన చిరస్మరణీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం అచ్చు త్, మహిళ విభాగం సభ్యురాలు జైతి రాజులమ్మ, జిల్లా సభ్యులు పొట్టిక పోతురాజు, సుమర్ల సూరిబాబు, మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రేగేటి ముసలి నాయుడు, పెట్ల గాంధీ, వార నూకరాజు ( పండు) సోమన్న దొర, సుర్ల చంద్రావు, పెంటమ్మ సావిత్రి రాజకుమారి చిన్నబ్బాయి తదితర అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 85 వార్డులో గడపగడపకు తెలుగుదేశం పార్టీ



**కూర్మన్నపాలెం :పెన్ పవర్ సెప్టెంబర్03:** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు , జాతీయ తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు 45 రోజులు ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా 85వ వార్డు మినీ జగదాంబలో 85వ వార్డు తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక శాసన సభ్యుడు పల్లా శ్రీనివాసరావు , గాజువాక నియోజకవర్గం పరిశీలికలు, మాజీ మంత్రి గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణ్ , డోర్ టు డోర్ సందర్శించి భారీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి సంక్షేమం సమాన బాటలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నడిపిస్తున్నారని, అలాగే అగనంపూడి ప్రాంతమును అనేక అభివృద్ధి పనులతో అభివృద్ధి చేస్తున్నామని, రానున్న రోజుల్లో శివాలయం నుండి బొర్రమాంబ గుడి ముందుగా అమ్మ అపార్ట్మెంట్స్ దువ్వాడ వరకు, ఆగనంపూడి సిగ్నల్ మరిడిమాంబ గుడి దగ్గర నుండి డొంకాడ వరకు, డొంకాడ సెంటర్ నుండి పినమడక హై స్కూల్ ముందు నుండి హైవే వరకు, పినమడక నుండి బీసీ కాలనీ మీదుగా శివాలయం రోడ్డు వరకు, అగనంపూడి సిగ్నల్ నుండి దువ్వాడ రైల్వే స్టేషన్ వరకు , బీటీ రోడ్లు డ్రైనేజీలు సెంటర్ లైటింగ్ ఫుట్పాతలతో అతి త్వరలోనే అభివృద్ధి చేస్తామని, అగనంపూడి రిఫ్రాక్టరీ భూములు లో రైతులకు న్యాయం చేసి ఐటీ కంపెనీలను తీసుకొస్తామని అన్నారు. స్టీల్ ప్లాంట్ నిర్వాసితులకు కూడా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో కూటమిలో కార్పొరేట్ అభ్యర్థులను గెలిపించుకొని మరింత అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలకి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గాజువాక సమన్వయకర్త ప్రసాదులు శ్రీనివాసు , వార్డు అబ్జర్వర్ కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ, మాజీ కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ కర్రి అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి విందుల రాజు, హాస్పిటల్ డైరెక్టర్స్, డొక్కా రమేష్ గజ్జల రవణమ్మ నూకరాజు బలిరెడ్డి సత్యనారాయణ, గంతకోరు అప్పారావు, కొర్రాయి జగదీష్,గొల్లవిల్లి కమాండో నూకరాజు, గుదే శంకర్, కడవల రమణ, చందు రమేష్, మేడిశెట్టి వెంకటేశ్వరరావు, గొడ్డి గురుమూర్తి,పలక అచ్యుత్, అండిబోయిన మంగరాజు, వడ్డాది శ్రీనివాసరావు, గొల్లవిల్లి శివకుమార్, ఈగల పోలినాయుడు, పొన్నగంటి వెంకటరమణ, ఉరుకూటి రామనాయుడు, దానబాల అర్జున, అమరపిన్ని త్రినాధ్, కొయ్య సింహాద్రి, ఎలమంచిలి రమణ,సిమ్మిటి అర్జున, కర్రి చినరాజు, గొల్లవిల్లి నూకరాజు, కర్రి అప్పలరాజు ,గొల్లవిల్లి సత్యారావు, కురందాసు దుర్గారావు, కరణం అప్పారావు, చల్లా గణేష్ ,పూడి యుగేందర్, విందుల చంద్రశేఖర్, రవి, రమేష్, కడవల రాజు,మహిళా అధ్యక్షురాలు గీతా అన్నపూర్ణ, గాజువాక నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలు గంతకోరు సత్యవతి, రావాడ శిరీష, పల్లా హైమా, గోపిశెట్టి పద్మ, ఈగల లోకేశ్వరి, పకృతి భవాని, బూత్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జ్ లు, అధిక సంఖ్యలో మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అకడమిక్ ఇన్ స్ట్రక్టర్లు గత ఏడాది పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు నిర్లక్ష్యం.
- ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రా త్రినాధ్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 02.** అకడమిక్ ఇన్ స్ట్రక్టర్లు గత ఏడాది పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలనీ మండల విద్యాశాఖకు వినతి పత్రాన్ని సమర్పించినట్లు అల్లూరి జిల్లా గిరిజన సంఘం ఉపాధ్యక్షులు కొర్ర త్రినాథ్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.. ముంచంగిపుట్టు మండల విద్యా శాఖ కార్యాలయంలో అభ్యర్థులు పాంగీ జాన్సన్ (దివ్యాంగుడు) ఎం.గాయత్రిలతో కలిసి వినతి పత్రం అందజేశామని, 2025 - 26 విద్య సంవత్సరంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన ఇంటర్వ్యూలో నలుగురుకి నియామకం చేశారనీ, 5 నెలల పాటు కష్టపడి పని చేసిన ఒక్క రూపాయి ఆండోరియం విడుదల చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కుటుంబ నిర్వహణకు చాలా కష్టంగా మారిందన్నారు. 2026-27 విద్య సంవత్సరానికి ఇచ్చిన నోటిఫికేషన్లో కూడా దరఖాస్తు చేసుకున్న ఇద్దరికీ నియమించి, మరో ఇద్దరికీ నియామించకుండా అన్యాయం చేశారన్నారు. అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్, డీఈఓలకు వినతి పత్రాలు అందజేశారని, దీనిపై స్పందించిన అధికారులు మండల విద్యా శాఖ అధికారి వారికి ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చిన వాటిని బేఖాతరు చేస్తూ, సెలక్షన్ లిస్టులో పేరు లేకుండా చేసి అన్యాయం చేయటం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. జిల్లా అధికారుల మాటకు లెక్కచేయకుండా విద్యాశాఖ పనిచేస్తుందా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది నియామకం చేసి న్యాయం చేయాలని అభ్యర్థులు జాన్సన్, గాయత్రి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నేతలు ఎం.నర్సింగ్ పడాల్, కె.శంకర్, పి.రామదాసు పాల్గొన్నారు.

# విజయనగరంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం సెప్టెంబరు 02 :** జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు విజయనగరంలో బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తూర్పు కాపు సంక్షేమం ఒ అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ పాలవలస యశస్వి, పార్టీ నాయకులు గురాన అయ్యలు, అవనాపు విక్రమ్ మరియు జమ్ము శ్రీను సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.

ఉదయం 9:00 గంటలకు మయూరి జంక్షన్ వద్ద ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ రైల్వే స్టేషన్ రోడ్డు, సీఎమ్ఆర్, కన్యకాపరమేశ్వరి ఆలయం, గంట స్తంభం, మూడు లాంతర్ల జంక్షన్ మీదుగా విజయనగరం కోట వరకు సాగింది. డీజే శబ్దాలు, బాణసంచా కాల్పుల నడుమ పవన్ కళ్యాణ్ అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కేరింతలతో ర్యాలీని హోరెత్తించారు.

ర్యాలీ అనంతరం కోట సమీపంలో నాయకులు కేక్ కట్ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్‌పై పవన్ కళ్యాణ్ ప్రసంగాన్ని వీక్షించారు. ఇదే వేదికగా పౌర సరఫరాల శాఖ మంత్రి



నాదెండ్ల మనోహర్ ఆన్‌లైన్ విధానంలో జనసేన యువజన విభాగం నూతన ఆవిష్కరణ "జై పిడికిలి" లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, కార్పొరేట్ అభ్యర్థులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హరికృష్ణ జయంతి సందర్భంగా 300 హెల్మెట్ల పంపిణీ

**గాజువాక: పెన్ పవర్, సెప్టెంబర్02** జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలోని టీం తారక్ ట్రస్ట్, టీం తారక్ గాజువాక సంయుక్తంగా స్వర్గీయ నందమూరి హరికృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని గాజువాకలో హెల్మెట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ట్రాఫిక్ ఏసీపీ భవ్య చేతుల మీదుగా వాహనదారులకు 300 హెల్మెట్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఏసీపీ భవ్య మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రహదారి భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రమాదాల సమయంలో హెల్మెట్ ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

టీం తారక్ ట్రస్ట్ ఫౌండర్ యార్లగడ్డ మనోజ్ మాట్లాడుతూ, హరికృష్ణ జ్ఞాపకార్థం ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు నాయుడు, శ్రీధర్, టీం తారక్ ట్రస్ట్ కో-ఫౌండర్ కాగిత వంశీకృష్ణ, నరసింహ, లెంక సురేష్, టీం తారక్ సభ్యులు దేవరపు శ్రీను, షణ్ముఖ, భాస్కర్, యార్లగడ్డ శ్యామ్, మోహన్ రెడ్డి, యార్లగడ్డ వీరుబాబు, శివరాం, వాసు, భార్గవ్, లోకేష్, సీతారాముడు తదితరులు పాల్గొన్నారు



# ముంచంగిపుట్టులో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

- రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన మహానేత వైఎస్ఆర్.
- మహానేత విగ్రహానికి నివాళులర్పించిన ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, వైసీపీ నేతలు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 02.** మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17 వ వర్ధంతి పురస్కరించుకొని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్ర ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. బుధవారం నాలుగు రోడ్ల కూడలి వద్ద వైయస్సార్ వర్ధంతిని వైసీపీ పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముంచంగిపుట్టు మండల కేంద్రంలో బుధవారం వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఆయన ఆశయాలను సాధించాలని నినాదించారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ.. వైయస్సార్ రైతులకు ఆపద్బాంధవుడు, ప్రతి పేదవాడు ఆరోగ్యం భద్రంగా ఉందంటే ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ కారణం అని తెలిపారు. దురదృష్టం ఏమిటంటే కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తుందని, ఆ మహానేత ఆశయాలను పేదలకు దరి చేరకుండా కుట్ర పన్నుతుందన్నారు. ఎక్కడ ప్రమాదం జరిగిన అక్కడి నుంచి వారి ప్రాణాలను భద్రంగా ఆసుపత్రులకు చేర్చే గొప్ప వ్యవస్థ 108 ను తీసుకొచ్చింది డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఆమె అన్నారు. పంటలు పండక ఇబ్బంది పడుతున్న రైతుల కోసం ప్రత్యేకంగా ఈ భారతదేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఉచిత విద్యుత్ వ్యవస్థను తీసుకొని వచ్చిన ఘనత వైయస్సార్ కి దక్కుతుందని ఆమె పేర్కొన్నారు. ఈరోజు ఏ ప్రభుత్వం వచ్చినా రైతులకు ఉచితంగా విద్యుత్ అందించే పరిస్థితి వచ్చిందంటే దానికి మూల కారణం రాజశేఖర్ రెడ్డి అని ఆమె తెలిపారు. ఆయన తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు ఈరోజుకి ఏ ప్రభుత్వం వచ్చినా కొనసాగించే పరిస్థితి వచ్చింది అంటే ఎంత దూర దృష్టితో ఆయన ఆలోచించారన్న విషయం ప్రజలంతా గమనించాలన్నారు. పేదవాడు బాగుండాలని వారి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రైతన్న రాజుగా ఎదగాలన్న ఆకాంక్షతో ఆయన చేసిన సంస్కరణలు ఈరోజు ప్రజలకు ఫలాలు అందిస్తున్నాయన్నారు. రాజశేఖర్ రెడ్డి గారు భౌతికంగా మన దగ్గర లేకపోయినా ఆయన ఆశయాలు ఆయన అందించిన సంక్షేమ పథకాలు మనతోనే నిత్య ఉంటుందన్నారు. గిరిజన ప్రజలకు తొలిసారిగా ఆర్వో ఎఫ్ ఆర్ పట్టాలను ఇచ్చింది రాజశేఖర్ రెడ్డి అని ఆమె గుర్తు చేశారు. గిరిజనులు పోడి వ్యవసాయం చేసుకుంటే కేసులు బనాయించి ఇబ్బంది పెట్టే పోలీసుల నుంచి ఆదివాసులకు రక్షణ కల్పించి ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలి ఇప్పించింది రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వం ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను కూడా ఇవ్వడానికి ఇష్టపడడం లేదని అంత దారుణంగా వ్యవహరిస్తుందన్నారు. అందుకే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ వైయస్సార్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి జిల్లా కోఆర్డినేటర్ అరబీరు జగబంధు ప్రధాన కార్యదర్శి గొల్లోరి సన్యాసిరావు, రాంప్రసాద్, సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి కిముడు గాసి, గంపరాయి రామ్మూర్తి, ఎండి సులేమాన్, ఎంపిటిసి నబ్బు, మజ్జి సుబ్బలక్ష్మి, సీనియర్ నాయకులు జయదేవ్, గల్లెల అర్జున్, మాజీ సర్పంచులు రమేష్, నర్సింగరావు బాలరాజు, నైకం సురేష్ , సీనియర్ నాయకులు నాని బాబు, సుభాష్ కె దాసు బాబు పాపారాయుడు సింహ చలం మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట

నరవలో కదంబం మొక్కలు నాటిన జనసేన నాయకులు, జనసైనికులు



**పెందుర్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 2 :** జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 55వ జన్మదినాన్ని పురస్కరించుకుని పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని 88వ వార్డు నరవ గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ సిద్ధాంతాల్లో భాగమైన పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ రహదారికి ఇరువైపులా కదంబం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా 88వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు వబ్బిన జనార్ధన శ్రీకాంత్ మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా ప్రజాసేవ, పర్యావరణ పరిరక్షణ వంటి సామాజిక కార్యక్రమాలతో నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటడం, రక్తదాన శిబిరాలు నిర్వహించడం, వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రస్తుత తరాలకు, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవతో పాటు పర్యావరణ పరిరక్షణలోనూ జనసేన శ్రేణులు ముందుండాలని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్‌కు సంపూర్ణ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తి, సామర్థ్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నరవ గ్రామ అధ్యక్షులు లింగం వాసు, ఒమ్మీ అప్పలరాజు, నవీన్, బ్రహ్మం, శివ, శంకరరావు, సురేష్ తదితర జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్టేట్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్--2026లో విజేతగా నిలిచిన విజ్ఞాన్ త్రోబాల్ జట్టు



**కూర్మాన పాలెం :సెప్టెంబర్ 2** దువ్వాడలోని విజ్ఞాన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆటానమస్ కు చెందిన విజ్ఞాన్ త్రోబాల్ జట్టు యూత్ అండ్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అసోసియేషన్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ స్టేట్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్--2026లో విజేతగా నిలిచి సత్తా చాటింది.

ఈ ఛాంపియన్‌షిప్‌లో విజ్ఞాన్ జట్టు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి, అద్భుతమైన జట్టు సమన్వయం, క్రమశిక్షణ, పట్టుదల, కృషి మరియు క్రీడాస్ఫూర్తితో ఆకట్టుకుంది. జట్టు సాధించిన ఈ విజయంతో సంస్థకు మంచి పేరు తీసుకురావడంతో పాటు, విజ్ఞాన్ విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను మరియు పోటీతత్వ స్ఫూర్తిని చాటిచెప్పింది.

ఛాంపియన్‌షిప్ విజేత జట్టులో సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన వి. వర్షిత, ఎస్. క్యాతి వర్ధిని, సీఎస్ఈ విభాగానికి చెందిన టి. భాను శ్రీ వర్ష, వి. తేజస్వి మానస,ఫార్మ్.డి విభాగానికి చెందిన ఎం. చంద్రిక, ఈసీఎం విభాగానికి చెందిన ఎం. రోజా, ఏఐ & డీఎస్ విభాగానికి చెందిన జి. దీక్షిత; సీఎస్ఈ--ఏఐ విభాగానికి చెందిన కె. రేణుక; సీఎస్ఈ--డీఎస్ విభాగానికి చెందిన కె. ఝాన్సీ రాణి, ఈసీఈ విభాగానికి చెందిన రిష్మిత ఉన్నారు.

జట్టు సాధించిన అద్భుత విజయంపై డా. జె. సుధాకర్, ప్రిన్సిపాల్, మరియు డా. వి. మధుసూదన రావు, రెక్టర్, క్రీడాకారులను అభినందించారు. క్రీడాకారుల అంకితభావం, పట్టుదల, కృషి మరియు అత్యుత్తమ క్రీడాస్ఫూర్తిని ప్రశంసిస్తూ, ఇలాంటి విజయాలు విద్యార్థులను విద్యతో పాటు క్రీడలు మరియు ఇతర సహపాఠ్య కార్యకలాపాల్లోనూ రాణించేలా ప్రోత్సహిస్తాయని తెలిపారు. ఇటువంటి విజయాలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి, సంస్థకు మంచి గుర్తింపు తీసుకురావడానికి దోహదపడతాయని పేర్కొన్నారు.

విజ్ఞాన్ ఫిజికల్ డైరెక్టర్లు చ. రాంబాబు, డా. పి. ఎస్. వి. రమణ, డా. జె. ప్రశాంత్, జి. వంశీకృష్ణ మరియు జె. దీర్ఘ కూడా విజేత జట్టును అభినందించారు. క్రీడాకారుల కృషి, జట్టు సమన్వయం, క్రమశిక్షణ, క్రీడ పట్ల నిబద్ధత మరియు క్రీడాస్ఫూర్తిని వారు ప్రశంసించారు.

ఈ విజయం ద్వారా విద్యార్థుల్లో క్రీడలు, శారీరక దృఢత్వం, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు మరియు సమగ్ర వ్యక్తిత్వ వికాసాన్ని ప్రోత్సహించడంలో విజ్ఞాన్ సంస్థకు ఉన్న నిబద్ధత మరోసారి వెల్లడైంది. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీ క్రీడల్లో విద్యార్థులు పాల్గొని మరిన్ని విజయాలు సాధించేలా సంస్థ నిరంతరం ప్రోత్సహిస్తోంది.

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో జనసేన జోష్



- గోపాలపట్నం నుంచి 500 బైకులతో భారీ ర్యాలీ
- మెగా రక్తదాన శిబిరానికి తరలిన జనసేన శ్రేణులు

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, సెప్టెంబర్ 2 :** జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని గోపాలపట్నంలో జనసేన శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. గోపాలపట్నం కుమారి కళ్యాణ మండపం నుంచి జనసేన పార్టీ నాయకులు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించారు. గోపాలపట్నం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ జిల్లా పరిషత్ జంక్షన్ సమీపంలోని అమ్‌కోస్ ఫంక్షన్ హాల్ వద్ద నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి చేరుకుంది. విశాఖ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరానికి సుమారు 500 బైకులతో జనసేన శ్రేణులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా రక్తదానం వంటి సామాజిక సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బెహరా భాస్కరరావుతో పాటు ధవళ మోహన్, గోల్కొండ శ్రీనివాసరావు రక్తదానం చేసి సేవా స్ఫూర్తిని చాటారు. ఈ కార్యక్రమంలో 89, 91, 92 వార్డులకు చెందిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా గోపాలపట్నంలో కనిపించిన జనసేన శ్రేణుల ఉత్సాహం, భారీ బైక్ ర్యాలీతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం ద్వారా జనసేన శ్రేణులు "సంబరాలతో పాటు సమాజానికి సేవ" అనే సందేశాన్ని చాటారు. భారీ బైక్ ర్యాలీతో ప్రారంభమైన కార్యక్రమం రక్తదానంతో ముగియడంతో గోపాలపట్నంలో జనసేన శ్రేణుల సేవా స్ఫూర్తి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## మానవత్వాన్ని చాటిన జాగరపు శ్రీనుమిత్ర బృందం

- బాధితుడికి 28500 నగదు అందజేత



**గాజువాక:పెన్ పవర్, సెప్టెంబర్ 02:** దీర్ఘకాలిక కాలేయ వ్యాధితో బాధపడుతున్న 73 వ వార్డు గొంతినవానిపాలెంకి చెందిన బుర్రయ్య నాయుడు కుటుంబానికి బాసటగా నిలుస్తూ గాజువాకలోని మహాత్మా మథర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జాగరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి మిత్ర బృందం 28 వేల 5 వందల రూపాయల నగదును అందజేసి ఉదారతను చాటింది.చిన్న వయసులోనే ఇటువంటి వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న జాగరపు శ్రీనివాస్ తన మిత్రలకు ఈ విషయాన్ని తెలీలయజేసి బాధితుడిని పరామర్శించారు.ఆసుపత్రిలో మెడికల్ బిల్లు కోసం తాము ఈ సాయన్ని అందజేసినట్లు శ్రీనివాస్ తెలిపారు.పేద కుటుంబం,ఆపై ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న బుర్రయ్య నాయుడికి కొంతైనా సాయపడాలన్న ఆలోచనతో తాము ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.కష్టకాలంలో సాయం చేయడం అన్నది నిజమైన మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు.బుర్రయ్య నాయుడు త్వరగా కోలుకోవాలని భగవంతున్ని కోరుకున్నట్లు శ్రీనివాస్ తెలిపారు.

## లక్ష్మీనగర్లో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, సెప్టెంబర్ 2 :** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జీవీఎంసీ 91వ వార్డు లక్ష్మీనగర్ ఈ-బ్లాక్‌లోని నాలుగు కులాయిల కూడలి వద్ద జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. 91వ వార్డు జనసేన పార్టీ నాయకుడు గరికిన వీరబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ లోగోతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం, 91వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షుడు సంగం నరేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని కట్ చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు పరస్పరం కేక్ తినిపించుకుని పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యల పరిష్కారానికి, సమాజ సేవకు, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సంపూర్ణ సుఖసంతోషాలు కలగాలని నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బర్రి పూర్మ నాయుడు, గొర్ల శ్రీనివాస్, కాయల రవితో పాటు టిడిపి యూత్ లీడర్ ఎలుసూరి శివకుమార్, గరికిన ప్రకాష్, కారి భూలోక రాజు, చినరాజు, సతీష్, టికే ప్రసాద్ స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీంతో లక్ష్మీనగర్ నాలుగు కులాయిల కూడలి వద్ద పండుగ వాతావరణం నెలకొంది.

# మండల పరిషత్ భవన నిర్మాణానికి శంకుస్థాపన - జెడ్పి చైర్ పర్సన్



- రూ.30 లక్షలతో ముంచంగిపుట్టులో మండల పరిషత్ అదనపు భవనం నిర్మాణానికి శ్రీకారం.
- మౌలిక వసతుల కల్పనే తమ ధ్యేయమన్న చైర్ పర్సన్ సుభద్ర.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 02.** మండల పరిషత్ అదనపు భవన నిర్మాణానికి ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర శంకుస్థాపన చేశారు. సుభద్ర తన సొంత మండలంలో శిథిలావస్థకు చేరుకున్న మండల ప్రజా పరిషత్ కార్యాలయం ను అదనపు భవన నిర్మాణం చేపట్టాలన్న ఆరబీరు సుభద్ర కలను నెరవేర్చుకుంటున్నారు. ఈ సందర్భంగా బుదవారం సుభద్ర మాట్లాడుతూ.. ముంచంగిపుట్టు మండల ప్రజా పరిషత్ అదనపు భవన నిర్మాణానికి ఏకంగా జిల్లా పరిషత్ నుంచి రూ .30 లక్షల నిధులను కేటాయించారు. 15 ఆర్థిక సంఘం నుంచి రూ. 20 లక్షలు జిల్లా పరిషత్తు సాధారణ నిధుల నుంచి 10లక్షలు ఈ భవన నిర్మాణానికి కేటాయించారు. ముందుగా రూ. 30 లక్షలు నిధులతో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అదనపు భవన నిర్మాణానికి 30 లక్షలు చాలానీ పక్షంలో అవసరమైతే మరో రూ.10 లక్షలు మండల ప్రజా పరిషత్ నుంచి, రూ.10 లక్షలు జిల్లా పరిషత్ నుంచి నిధులు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆమె ప్రకటించారు. ముంచంగిపుట్టు మండల ప్రజా పరిషత్తు ప్రాంగణంలో అదనపు భవన నిర్మాణ పనులకు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ సుభద్ర శంకుస్థాపన చేశారు. కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుంచి గిరిజన ప్రాంతంలో మౌలిక వసతుల కల్పన కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆశీర్వాదంతో దక్కిన ఈ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బాధ్యతలు, గౌరవాన్ని ఏనాడూ విస్మరించలేదన్నారు. నిరంతరం గిరిజన ప్రజల అభివృద్ధి కోసమే ఆలోచించన చేశానన్నారు. కష్టమని వచ్చిన ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేశానన్నారు. తనను జడ్పీటిసిగా ఎన్నుకున్న ముంచంగిపుట్టు మండలానికి ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేశానన్నారు. మండల కేంద్రంలో అల్లూరి సీతారామరాజు పార్కు, చెరువు, కమ్యూనిటీ భవనం, గిరిజన ఉద్యోగుల సంఘం భవనం ఇంకా సిసి రోడ్లు, డ్రైనేజీలతో పాటు ఇప్పుడు మండల ప్రజా పరిషత్ అదనపు భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. మండల కేంద్రంతో పాటు గ్రామాలలో కూడా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చనన్నారు. ఏ గ్రామానికి తాగునీటి సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చానో ఏ గ్రామానికి సిసి రోడ్డు వేస్తానని భరోసా ఇచ్చానో వాటన్నిటిని నెరవేర్చానన్నారు. భగవంతుడు అవకాశం ఇస్తే ఈ రెండు నెలల్లో ఇంతవరకు అభివృద్ధి నిధులను కేటాయించగలిగితే అంతవరకు చేయగలుగుతానని చెప్పారు. తనకి చైర్మన్ అవకాశం లభించడానికి కారకులైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీలు పాటుబోయి సత్యనారాయణ, సిరగం భాగ్యవతి, ఎంపీడీవో కె ధర్మారావు, సీనియర్ అసిస్టెంట్ వెంకట్, జూనియర్ అసిస్టెంట్ మురళి, అల్లూరి జేసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ అరబీరు జగబంధు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు, ప్రధాన కార్యదర్శిలు గొల్లోరి సన్యాసిరావు, రాంప్రసాద్ , సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి కిముడు గాసి, గంపరాయి రామ్మూర్తి, ఎండి సులేమాన్, ఎంపిటిసి కూడా నబ్బు, మజ్జి సుబ్బలక్ష్మి, సీనియర్ నాయకులు జయదేవ్, గల్లెల అర్జున్, మాజీ సర్పంచులు రమేష్, నర్సింగరావు బాలరాజు, నైకం సురేష్ , సీనియర్ నాయకులు నాని బాబు, సుభాష్ , మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్సార్ ఆశయాలతోనే రాష్ట్ర అభివృద్ధి వాసుపల్లి గణేష్‌కుమార్

- వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నివాళులు
- కూటమి ప్రభుత్వం క్రెడిట్ చోరీకి పాల్పడుతోంది
- స్థానిక ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగురవేస్తాం
- 29వ వార్డులో పేదలకు పండ్లు, చీరల పంపిణీ




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 02 :** రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని విశాఖ దక్షిణ నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి స్ఫూర్తితో జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని పేర్కొన్నారు. విశాఖ నగరంలోని జగదాంబ జంక్షన్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. 29వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పీతల వాసు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పేదలకు పండ్లు, చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యులు ఇబ్బందులు పడుతు న్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

వైఎస్సార్, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాల హయాంలో చేపట్టిన ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాల ఘనతను ప్రస్తుత ప్రభుత్వం తన ఖాతాలో వేసుకుంటోందని వాసుపల్లి ఆరోపిం చారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి వైఎస్సా ర్ హయాంలోనే పర్యావరణ, అటవీ శాఖల అనుమతులు సాధించడంతో పాటు కుడి, ఎడమ కాలువల తవ్వకం పనుల ను భారీ స్థాయిలో ప్రారంభించారని గుర్తుచేశారు.

అదేవిధంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో రివర్స్ టెండరింగ్ ద్వారా నిధులు ఆదా చేయడం, స్పిల్‌వే నిర్మాణాన్ని పూర్తి చేయడం, పునరావాస పనులపై ప్రత్యేక దృష్టి సారించడం, కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రాజెక్టుకు నిధుల విడుదలకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అయితే పోల వరం ప్రాజెక్టు తన వల్లే ముందుకు సాగుతోందంటూ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ప్రజలకు మేలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వాసుపల్లి అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుతో కూటమి పార్టీలకు గట్టి సమాధానం చెబుతారని పేర్కొన్నారు. వైసీపీ కార్యకర్తలు, నాయకులు సమష్టిగా పనిచేసి రానున్న ఎన్నికల్లో పార్టీ జెండాను ఎగురవేస్తామని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో సోషల్ మీడియా అధ్యక్షుడు బెవరా మహేష్, సిటీ యూత్ జనరల్ సెక్రటరీ గుమ్మడి చంద్రమౌళి, బీసీ సెల్ అధ్యక్షుడు వెంకట్రావు, యూత్ సెక్రటరీ సంతోష్, అరుగుల రాజ్‌కుమార్, వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

29వ వార్డు వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు మేడిశెట్టి రూప, వైస్ ప్రెసిడెంట్ లంకె మహేశ్వరి, మహిళా విభాగం జనరల్ సెక్రటరీ పప్పు కమల, బూత్ కమిటీ అధ్యక్షుడు పడాల సూర్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్న మురళి, జిల్లా సాంస్కృతిక విభాగం సెక్రటరీ గొర్రిపోటీ శివ, వార్డు యూత్ జనరల్ సెక్రటరీ బొట్ట మహేష్, మహిళా విభాగం సెక్రటరీ కర్రి లక్ష్మి, వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు ఉరిమిటి శివకుమార్, ఉరిమిటి సతీష్ తదితరులు హాజరయ్యారు. అలాగే 33వ వార్డు అధ్యక్షుడు ముత్తబతుల రమేష్, 39వ వార్డు అధ్యక్షుడు ముజీబ్‌ఖాన్, 36వ వార్డు అధ్యక్షుడు షకీల్, మాజీ కార్పొరేటర్ పచ్చిరపల్లి రాము, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ సనపల రవీంద్రభరత్, జిల్లా సీనియర్ నాయకుడు చోడిపల్లి శివ, రాష్ట్ర సాంస్కృతిక విభాగం సెక్రటరీ కంచుముచ్చి సాగర్, జిల్లా మేధావుల విభాగం జనరల్ సెక్రటరీ ఈతలపాక విజయ్, జిల్లా వైఎస్సా ర్‌సీపీ జనరల్ సెక్రటరీ గనగల్ల రామరాజు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డేవిడ్ రాజు, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రటరీ బొర్రా విజయలక్ష్మి శ్రీనివాస్, సౌత్ మహిళా విభాగం అధ్యక్షురాలు వాసుపల్లి బంగారమ్మ, జిల్లా వికలాంగుల విభాగం జనరల్ సెక్రటరీ కోట ఆనంద్ ప్రసాద్, సౌత్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకుల శ్యామ్‌కుమార్, నిమ్మకాయల ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి గారికి ఘన నివాళులు

కాంగ్రెస్ పార్టీ నాయకులు

**అంబాజీపేట, పెన్ వర్, సెప్టెంబరు 02:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి 17 వ వర్ధంతి కార్యక్రమం స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న రాజశేఖరరెడ్డి విగ్రహము నకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మేటి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మేటి వినోద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి గా పరిపాలనలో రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు అత్యధికంగా మేలు జరిగిందని పేద పిల్లలు విద్య కొరకు ఫీజు రీయింబర్స్ మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108, 104 వైద్య సేవలు, రైతులకు వ్యవసాయ రుణమాఫీ, వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ములపర్తి మోహనరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్ షరీఫ్, పితాని నర్సింహారావు, మహమ్మద్ హబీబ్, బొంతు శివ పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 17 వర్ధంతి





**అంబాజీపేట, పెన్ పవర్, సెప్టెంబరు 02:** పేద ప్రజలకు ఆరోగ్యం, విద్య అందుబాటులోకి తీసుకువచ్చిన మహా నాయకుడు రాజశేఖరరెడ్డి అని పి గన్నవరం నియోజకవర్గ కో.ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావుఅన్నారు.

దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 17 వర్ధంతి ని స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షులు విత్తనాల ఇంద్ర శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, సిఈసి సభ్యులు పి.కె..రావు, ఎస్ఈసి సభ్యులు నేలపూడి స్టాలిన్ బాబు, జడ్పిటిసి బూడిద వరలక్ష్మి, నాయకులు ఎంఎం శెట్టి, కొర్లపాటి కోటబాబు వాసంశెట్టి తాతాజీ, సూదబత్తుల రాము, మైలా ఆనందరావు, బుడితి సత్యనారాయణమ్మ, కాండ్రేగుల గోపాలకృష్ణ, నేదునూరు యేసు, మట్టపర్తి హరి, చిల్లి ధనరాజ్, చప్పిడి పండు, వాసంశెట్టి వెంకన్న, దొమ్మేటి శ్రీను, మట్టపర్తి యాజ్ఞశ్రీ వెంకటేశ్వరరావు, గోసంగి కుమార్ స్వామి, రాయుడు మీరా సాహెబ్, కుసుమే శ్రీనివాస్, కోట సత్తిబాబు, అత్తిలి లోకేష్, చిల్లి శ్రీనివాస్, పాలమూరు బాలకృష్ణ, ఇసుక పట్ల శ్రీనివాస్, పోలమూరు బాలరాజు చౌదరి తదితరులు పాల్గొన్నారు..

## ఈనెల 9న ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన



**అంబాజీపేట, పెన్ పవర్, సెప్టెంబరు 02:** రైతులకు పట్టాదారు పాసు బుక్స్ పంపిణీ చేసేందుకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమావేశానికి అనువైన ప్రాంతాలను కొత్తపేట ఆర్డీవో జి.వి. వి. సత్యనారాయణ బుధవారం పరిలించారు. మండలంలోని అంబాజీపేట పండువారిపేట లో లేఅవుట్, కె.పెదపూడి ఓఎన్జీసి సైటు ప్రాంతాలలో సమావేశం ఏర్పాటు కు, ఇరుసుమండ, జయంతినగర్ సమీపంలో లేఅవుట్ లో హెలిపెడ్ ఏర్పాటు కు స్థల పరిశీలన చేసారు. ఈ పరిశీలనలో ఎంపీడీవో బి. మమత, పి.గన్నవరం నియోజవర్గ కో-కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు, టిడిపి సీనియర్ నాయకులునాగాబత్తుల వెంకట సుబ్బారావు పెదపూడి శ్రీనివాసరావు, గుంటూరు మురలీకృష్ణ రాజు, నాగవరపు అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని హైస్కూల్ లను సందర్శించిన రాష్ట్ర ఎస్టీయు ప్రధాన కార్యదర్శి లంకలపల్లి సాయి




**అంబాజీపేట, పెన్ పవర్, సెప్టెంబరు 02:** మండల పర్యటన సందర్భంగా మండలంలోని పలు హైస్కూల్ లను రాష్ట్ర ఎస్టియు ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య అధ్యక్షులు లంకలపల్లి సాయి శ్రీనివాస్ బుధవారం సందర్శించారు. అనంతరం అంబాజీపేట హై స్కూల్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు, ఉపాధ్యాయుల బాధ్యతలు, టెట్, 2027 మార్చిలో జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల గురుంచి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పోతంశెట్టి దొరబాబు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నాగిరెడ్డి శివప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సరిదే సత్య పల్లం రాజు, జిల్లా ఆర్థిక కార్యదర్శి కుడిపూడి హేమంత్ శివకుమార్, రాష్ట్ర కన్వీనర్ బోనం గంగాధర్, మండల శాఖ అధ్యక్షుడు కుంపట్ల వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి ఎండిఎం షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com